స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంగా పనిచేయాలి

ప్రజాశక్తి - గోపాలపురం

స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాబోయే నాలుగేళ్లలో నియోజవర్గం అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.భాగ్యవతి తెలిపారు. సోమవారం విజన్-2047 కార్యాలయంలో సిఎం చంద్రబాబునాయుడుతో వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా.భాగ్యవతి మాట్లాడారు. నియోజకవర్గం లో వ్యవసాయ, ఉద్యానవన, పరిశ్రమలు, టూరిజం, సేవా రంగాలలో ఉన్న అవకాశాలను ఒడిసి పట్టుకుని అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. దీనికి అధికారులు సిబ్బంది ప్రజలు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బిఎస్ఎస్.శ్రీనివాసరావు, ఎఎస్ఒ జోడాల వెంకట్, టిడిపి మండల అధ్యక్షులు రొంగల సత్యనారాయణ, ఎంఇఒ జి.శ్రీనివాసరావు, విఆర్ఒ శ్రీనివాస్ మాట్లాడారు.

స్టీల్ ప్లాంట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను విరమించుకోవాలి
- కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో అక్రమంగా తొలగించిన కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరించే విధానాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలని కేంద్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. స్థానిక శ్యామల సెంటర్ వద్దనున్న బాలాజీ దాస్ విగ్రహం ఎదుట కార్మిక సంఘల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షించాలని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కె.రాంబాబు, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు జె.సత్తిబాబు మాట్లాడారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు, అందులోని కార్మికులకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. అంబానీ, అదానీ వంటి కార్పొరేట్లకు పరిశ్రమలను కట్టుబెట్టడానికి కుట్రలు చేస్తున్నాయన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకి రూ.10వేల కోట్ల ప్యాకేజీ ఇచ్చామని చెప్పి, ఆ నగదును అప్పులకు జమ వేసుకున్నారన్నారు. ఒక్క పైసా కూడా పరిశ్రమ అభివృద్ధికి, కార్మికుల జీతాలకు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు ఎంత తీవ్రం నష్టం చేయాలనుకుంటున్నారో దీన్ని బట్టే తెలుస్తుందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకి సొంత గనులు కేటాయిస్తే ఎంతో లాభాలను వచ్చేవన్నారు. దాని కోసం కూటమి ప్రభుత్వం కనీసం నోరు మెదపట్లేదన్నారు. విశాఖకు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న అనకాపల్లిలో మిట్టల్ ప్రయివేటు ఉక్కు పరిశ్రమకు గనులు కేటాయించాలని ప్రధానమంత్రిని కోరడం, అంటే విశాఖ ఉక్కు పరిశ్రమపై కూటమి ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో ఉందో అర్థమవుతుందన్నారు.

శ్యామలాసెంటర్‌లో ధర్నా నిర్వహిస్తున్న కేంద్ర కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు

ముఖ్యంగా విశాఖ ఉక్కు పరిశ్రమలో పనిచేసే 14వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల్లో 5,400 మంది కాంట్రాక్ట్ కార్మికులను ఉద్యోగం నుంచి అక్రమంగా తొలగించారన్నారు. కార్మికులు ఆందోళన బాట పడితే పోలీసులను ప్రయోగించి ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు టి.అరుణ్, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు టి.మధు మాట్లాడుతూ కార్మికులను తొలగిస్తుంటే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ఉన్న సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ల గొంతు మూగబోయిందా అని ప్రశ్నించారు. ప్రభుత్వాల నిరంకుశ వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో కార్మిక సంఘాలు నిరసనలు తెలుపుతున్నాయన్నారు. జులై 9న కేంద్ర ప్రభుత్వం నిరంకుశ వైఖరిపై, కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా జరగబోయే జాతీయ సమ్మె కార్మిక వర్గం తరపున ప్రభుత్వానికి గుణపాఠం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామచంద్రరావు, ఎస్ఎస్.మూర్తి, పూర్ణిమరాజు, సోమేశ్వరావు, ఎఐటియుసి నాయకులు కొండలరావు, నల్లా రామారావు, లావణ్య, సప్పా రమణ, దేముడు బాబు, బాలకృష్ణ, వెంకట్రావు, రామకృష్ణ, త్రిమూర్తులు, శ్రీనివాస్, ఐఎఫ్‌టియు నాయకులు అప్పలరాజు, తోరడ అప్పారావు, ఎన్.దుర్గారావు, ప్రజా సంఘాల నాయకులు ఐ.సుబ్రహ్మణ్యం, రాంబాబు, ఆనంద్, సోమేశ్వరావు, తాతారావు, రాజేష్ పాల్గున్నారు.

కొవ్వూరు : విశాఖ స్టీల్ ప్లాంట్ లో అక్రమంగా తొలగించిన 5,400 మంది కాంట్రాక్ట్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకో వాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో విశాఖ ఉక్కు పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుందర్‌బాబు మాట్లాడారు. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా, సొంతంగా ఉక్కు గనులు కేటాయించాలంటూ స్టీల్ ప్లాంట్ కార్మికులు 1,578 రోజులుగా అఖిల పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు తెలుపుతూనే ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మద్దుకూరి దొరయ్య మాణిక రెడ్డి హరిబాబు కష్ణ భీరా రవి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు : ఎన్నో త్యాగాలు,పోరాటాలు,ప్రాణాలు బలిదానం ఫలితంగా వచ్చిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేసి దోపిడి దార్లుకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. నాలుగేళ్లుగా కార్మికులు పోరాటం చేస్తుంటే కేంద్రంలో మోడీ ప్రభుత్వం,రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయమని ప్రకటించుకోవడం దారుణమన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగనివ్వమని ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత మాట్లాడకపోవడం వారి తీరుకు నిదర్శనమన్నారు. మరో వైపు కాంట్రాక్ట్ కార్మికులను తొలగించి బెదిరింపులకు పాలిస్తున్నారన్నారు. వెంటనే కాంట్రాక్ట్ కార్మికులును విధుల్లోకి తీసుకోవాలనీ,స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి,స్వంత గనులు కేటాయించాలని, సెయిల్ లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు.లేని యెడల ఏ పోరాటంతో విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకున్నామో అదే స్ఫూర్తితో ఐక్య పోరాటాలు నిర్వహించి కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో. జువ్వల రాంబాబు, గంటి కష్ణ యర్రా శ్రీను, ఉస్మాన్ రసూల్, సత్యనారాయణ, లక్ష్మణ్ రావు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరులో...

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రామానాయుడు

3

జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదలకు సంబంధించి పనులను జూన్ 30 నాటికి పూర్తి చేస్తామని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఇందుకు అనుగుణంగానే క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ అధికారుల పనితీరు ఉండాలని స్పష్టం చేశారు. స్థానిక ఇరిగేషన్ కాటన్ గెస్టు హౌస్‌లో ప్రభుత్వ ఇరిగేషన్ ప్రాజెక్టులు సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఇఎన్‌సి నరసింహమూర్తితో కలిసి లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనుల పురోగతిపై మంత్రి సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా జూన్ 30కి నీరు అందించేలా షెడ్యూల్ నిర్ణయించామనానరు. ఎనిమిది ప్యాకేజీలతో కూడిన పనులను వేగవంతం చేసేలా ఉత్తర్వులిచ్చామన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో వెనుకబడిన ఇంజినీరింగ్ అధికారుల నుంచి వివరణ కోరాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ పనులు పూర్తి చెయ్యడం కోసం 20 రోజుల సమయం ఉందని, ఈ 20 రోజులు అత్యంత కీలకం అన్నారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనుల పురోగతిపై ఏజెన్సీస్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో పోలవరం ప్రాజెక్టు ఇరిగేషన్ ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు ప్రతి పక్షానికి లేదన్నారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పనులు చేపట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అంతర్జాతీయ నిపుణులు, సిడబ్ల్యూసి నిపుణుల సూచనల మేరకే పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రమాణాలకు అనుగుణంగా ప్యానెల్స్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. 100 మీటరు వరకు కింద రాయి తగిలే వరకు వాల్ నిర్మాణం జరుగుతుందన్నారు. 1.5 మీటర్ మందంలో వాల్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఇప్పటి వరకు 77 ప్యానెల్స్ వేశామన్నారు.

ప్రతీ కోకో గింజను కొనుగోలు చేస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి - కొవ్వూరు

కోకో రైతులు నుంచి ప్రతి గింజనూ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. కొవ్వూరు మండలం మద్దూరు, నిడదవోలు మండలం కోరుమామిడి గ్రామాల్లో కలెక్టర్ పర్యటించారు. కోకో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. వాస్తవ రైతుల నుంచే కోకో గింజల సేకరణ కోసం తహాశీల్దార్, ఉద్యాన వన అధికారులతో కూడిన ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పంటను సర్వే చేసి, ఆ మేరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. వాస్తవ సాగు దారుల నుంచి కోకో దిగుబడులను ఈ నెలాఖరు లోపు సేకరించనున్నట్లు తెలిపారు. కిలో రూ.500 చొప్పున రైతుకు ధర చెల్లిస్తే, ప్రభుత్వం రూ.50 చొప్పున కంపెనీలకు రియింబర్స్‌మెంట్ చేస్తుందన్నారు. ఆమె వెంట జిల్లా ఉద్యాన అధికారి బి.సుజాత, ఆర్‌డిఒ రాణి సుష్మిత, ఎపిఎంఐపి పీడీ ఎ.దుర్గేష్ తదితరులున్నారు.

నర్సరీ కార్మికులకు సత్కారం

ప్రజాశక్తి- కడియం

తమ నర్సరీలో పనిచేస్తున్న కార్మికులను సత్కరించిన విశ్వేశ్వర హైటెక్ నర్సరీ అధినేతలు నక్కా కాశీవిశ్వేశ్వరరావు, నక్కా అమ్మిరాజు సోదరులు ఆదర్శప్రాయులని రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. మండలంలోని కడియపు లంక శ్రీవిశ్వేశ్వరా హైటెక్ నర్సరీ 25వ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 18 ఏళ్లుగా నర్సరీలో పనిచేస్తున్న కార్మిక దంపతులను నర్సరీ అధినేతలతో కలిసి ఘనంగా సత్కరించారు. నర్సరీలో పనిచేస్తున్న సుమారు 100 మంది కార్మికులకు ఎంఎల్ఎ చేతుల మీదుగా నూతన దుస్తులు, మిఠాయిలు, జ్ఞాపికలను అందజేశారు. తమ వద్ద పనిచేస్తున్న కార్మికులను సత్కరించుకోవడం సంతోషంగా ఉందని, తమ అభివద్ధి లో కార్మికుల పాత్ర కూడా ఉందని నక్కా సోదరులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, వైస్ ఎంపిపి పంతం గణపతి, సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ, గట్టి సుబ్బారావు, బోడపాటి గోపి, వెలుగుబంటి నాని, పలువురు నర్సరీ రైతులు పాల్గొన్నారు.

కార్మికులను సత్కరిస్తున్న ఎంఎల్ఎ గోరంట్ల

యువకులపై పోలీసుల తీరు అమానుషం

- తెనాలి ఘటనకు నిరసనగా వామపక్షాలు, దళిత సంఘాల ధర్నా
- పోలీసులపై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరంప్రతినిధి

తెనాలిలో దళిత, మైనార్టీ యువకులపట్ల పోలీసులు అనుసరించిన తీరు అమానుషమని సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు టి.అరుణ్, తాటిపాక మధు విమర్శించారు. సోమవారం గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గుంటూరు జిల్లా తెనాలిలో దళిత, మైనారిటీ యువకులపై పోలీసుల దాడిని నిరసిస్తూ, సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టి.అరుణ్, తాటిపాక మధు మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్, అనేక మంది దళితులపై దాడులు చేశారన్నారు. ఒక యువకున్ని హత్య చేసి డోర్ డెలివరీ కూడా చేశారన్నారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఉద్యమం జరిగిందన్నారు. దీంతో జగన్ ప్రభుత్వాన్ని ఓడించి చంద్రబాబుకు పగ్గాలు అప్పగించారన్నారు. ప్రభుత్వాలు మారినా దళితులకు రక్షణ లేదని ఈ ఘటన ద్వారా రుజువైందన్నారు. ముగ్గురు యువకులు నిజంగా గంజాయి తాగి తప్పు చేసి ఉంటే దానికి చట్టం ఉందని, అరెస్టు చేసి రిమాండ్‌కి పంపాలన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని బహిరంగంగా కొట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ ఘటనను ఖండించాల్సింది పోయి పోలీసు ఉన్నతాధికారులు, రాష్ట్ర హోం మంత్రి అనిత బహిరంగంగా నిసిగ్గుగా సమర్థించుకోవడం తగదన్నారు. ఎవరైనా నేరం చేస్తే కోర్టుకు అప్పగించాలని, తగిన శిక్ష విధించేలా చూడాలని, దానికి ఒక ప్రొసీజర్ కోడ్ ఉందన్నారు. కానీ బహిరంగంగా నడిరోడ్డుపై దళిత యువకులను బూటు కాలుతో తొక్కి దారుణంగా కొట్టడం దుర్మార్గమన్నారు. దీనిపై ఇప్పటివరకు ముఖ్యమంత్రి మాట్లాడకపోవడం చాలా అన్యాయమన్నారు. అమరావతి మహిళలపై విమర్శలు రాగానే స్పందించిన ముఖ్యమంత్రి దళితులపై దాడులు జరుగుతున్న మాట్లాడరా? అని ప్రశ్నించారు ఉద్యోగాలు లేక ఉపాధి లేక యువత పెడదారి పడుతున్నారన్నారు. వారికి ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తే ఎటువంటి తప్పుదారి పట్టబోరన్నారు. దళిత సంఘాల నాయకులు కోరుకొండ చిరంజీవి, జంగం సుబ్బారావు ఎస్.విజయ్‌కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవించాలన్నారు. మానవ హక్కుల సంఘాలు, సుప్రీంకోర్టు నిందితులను కొట్టరాదని చెబుతుంటే, రాష్ట్రంలో పోలీసులు నడిరోడ్డుపై కొట్టడం అంటే రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే తెనాలి ఎస్ఐను, సిఐను సస్పెండ్ చేసి విచారణ చేయాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్, సిఐటియు కార్యదర్శి పూర్ణిమరాజు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుంద్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి.కొండలరావు, సహాయ కార్యదర్శి సప్పా రమణ, న్యూ డెమోక్రసీ నాయకులు కె.సత్తిబాబు, వి.చిట్టిబాబు, సిపిఐ నాయకులు పి.లావణ్య, కె.శ్రీనివాస్, టి.నాగేశ్వరరావు పి.త్రిమూర్తులు, నల్లా రామారావు, రెడ్డి రమణ, అల్లం వెంకటేశ్వరరావు, దుర్గమ్మ, దేవుడు బాబు, వెంకటరావు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కొండావతి, శారద, పోలమ్మ తదితరులు పాల్గొన్నారు

నిరసన తెలుపుతున్న వామపక్షాలు, దళిత, ప్రజా సంఘాల నాయకులు

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్ డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికులకు వారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నగర, పట్టణ ప్రాంతాల అభివృద్ధిలో ఇంజినీరింగ్ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారాన్నరు. 20 నుంచి 25 ఏళ్లుగా పనిచేస్తున్నారన్నారు. వారికి న్యాయంగా ఇవ్వాల్సిన జీతం, ఇతర సౌకర్యాలు కల్పనలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు జిఒ 36 ప్రకారం రూ.21వేలు, రూ.24,500 జీతాలు చెల్లించాలన్నారు. షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రు.75వేలు, ఎక్స్ గ్రేషియో రూ. 7 లక్షలు, దహన సంస్కారాలకు రూ.20వేలు ఇవ్వాలన్నారు. కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం, గ్రాట్యుటీ అమలు చేయాలని, చట్టబద్ధమైన సెలవులు అమలు చేయాలని, కిట్లు , భద్రతా సౌకర్యాలు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లాకార్యదర్శి జువ్వల రాంబాబు పోరాడుతున్న కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పూర్ణిమ రాజు, ఎస్ వెంకటేశ్వరావు, తాతారావు, రాజేష్ పాల్గొన్నారు.

కార్మికులకు మద్దతు తెలుపుతున్న సిపిఎం, సిఐటియు నాయకులు

ఆక్రమణలపై డిఆర్ఒకు ఫిర్యాదు

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు మున్సిపాలిటీలోని 1వ వార్డు బాలాజీనగర్‌లో సర్వే నెంబర్ 40లో 68 సెంట్ల భూమి ఆక్రమణకు గురైందని, వెంటనే ఆక్రమణలను తొలగించాలని సిపిఎం నాయకులు పిజిఆర్ఎస్‌లో సోమవారం డిఆర్ఒకు ఫిర్యాదు చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు మున్సిపల్ పైపులైన్లు, షెడ్లను ధ్వంసం చేసి చెరువు భూమిని ఆక్రమించారన్నారు. వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సర్వే చేసి సరిహద్దులను యథావిధిగా ఏర్పాటు చేయాలన్నారు.

పాఠశాలల్లో నూతన ఉపాధ్యాయులు చేరిక

ప్రజాశక్తి -దేవరపల్లి

ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులు సోమవారం విధుల్లో చేరారు. 43 మంది ఉన్నత పాఠశాలల సబ్జెక్టు ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా 10 మంది నూతనంగా మండలంలో వివిధ పాఠశాలల్లో చేరారని ఎంఇఒలు మాణిక్యం తిరుమలదాసు, కెఆర్ఎస్‌వివి.అప్పారావు తెలిపారు. ఇంకా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు బదిలీలు జరగాల్సి ఉందన్నారు. సుమారుగా 60 మంది నూతనంగా వివిధ పాఠశాలల్లో చేరే అవకాశం ఉందన్నారు.

పాఠశాలలకు సన్న బియ్యం పంపిణీ

ప్రజాశక్తి-కడియం

ఈ విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకానికి సన్న బియ్యం పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిది. అందులో భాగంగా పాఠశాలలకు ముందుగానే సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ వై.నాగేశ్వరరావు, కాంట్రాక్టర్ సాదే పిడుగు రాముడు ఆధ్వర్యంలో సన్నబియ్యాన్ని హెచ్ఎం టి.సత్యనారాయణకు సోమవారం అందించారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులందరూ వినియోగించుకోవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని ఎంఇఒ తెలిపారు. అందుకే పాఠశాలల ప్రారంభానికి ముందే బియ్యం పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ కార్యదర్శి గొల్లపల్లి సత్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుల్లాజీ, సిఆర్‌పిలు వీర్రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

పాఠశాలకు సన్నబియ్యం అందిస్తున్న అధికారులు

కార్టూ'నిజం'



ఇఎపి సెట్‌లో వేలివెన్ను శశి విజయకేతనం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఎపి ఇఎపి సెట్‌లో వేలివెన్ను శశి విద్యాసంస్థల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఇఎపి ఫలితాల్లో తమ విద్యార్థులు ర్యాంకుల ప్రభంజనం సృష్టించారని విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ తెలిపారు. సోమవారం వేలివెన్నులోని విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో వచ్చిన ఫలితాలల్లో తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారన్నారు. అగ్రిఫామ్‌లో ఆర్ఎన్‌విఎస్.హర్షవర్ధన్ స్టేట్ ఫస్ట్, వై.సత్యవెంకట్ ఐదో ర్యాంకు, శశి గోవర్ధన్ 6వ ర్యాంకు, మోహిత్ శ్రీరామ్ 6వ ర్యాంకు సాధించారన్నారు. 10లోపు 4 ర్యాంకులు, 50లోపు 7ర్యాంకులు, 100లోపు 10 ర్యాంకులు, 500లోపు 26 ర్యాంకులు, 1000లోపు 46 ర్యాంకులు సాధించారన్నారు. సామాన్యమైన విద్యార్థులను సైతం అత్యంత ప్రతిభగల విద్యార్థులుగా తీర్చిదిద్ది, అత్యున్నతమైన విజయాలు సాధించేలా విద్యా సంస్థల యాజమాన్యానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, ఆధ్యాపక బృందానికి, విద్యార్థులకు చైర్మన్‌తోపాటు వైస్ చైర్మన్ లక్ష్మీ సుప్రియ శుభాకాంక్షలు తెలిపారు.

ర్యాంకర్లతో శశి విద్యాసంస్థల యాజమాన్యం

వసతులు కల్పించాలని తహాశీల్దార్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి- తాళ్లపూడి

మండలంలోని అన్నదేవరపేట గ్రామ సరిహద్దుల్లో నిర్మించిన వైఎస్ఆర్ జగనన్న కాలనీలో వసతులు కల్పించాలంటూ కాలనీ ప్రజలు సోమవారం తహాశీల్దార్ మోహన భారతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలోని అనేక గ్రామాల ప్రజలకు జగనన్న కాలనీలో ఇల్లు కేటాయించారని, మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రతినెలా ప్రజలకు రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న నిత్యవసరాలు తమ కాలనీలోనే పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కాలనీలో అనేక గ్రామాల ప్రజలు నివాసం ఉండడంతో ప్రభుత్వం అమలు చేస్తున్న నిత్యావసర వస్తువుల పంపిణీ వల్ల తాము రేషన్ షాపుల కోసం గతంలో తాము నివాసం ఉండే ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. కాలనీలో మౌలిక వసతులు కల్పించాలన్నారు.

నేరాలు ఘోరాలు

గంజాయి కేసులో నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి రవాణా చేస్తున్న నలుగురిని అరెస్ట్ చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి హరనాథ్ రాజు తెలిపారు. శంఖవరం మండలం నెల్లిపూడి శివారులోని శంఖవరం-కత్తిపూడి రహదారిలోని పుంతరోడ్డు వద్ద గంజాయి రవాణా చేస్తుండగా వారిని అదుపులోనికి తీసుకున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సిఐ సూరి అప్పారావు, ఎస్ఐ హరిబాబు సిబ్బంది పాల్గొన్నారు

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పట్టణంలో సారా తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. గొల్లప్రోలు టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా దుర్గాడ గ్రామానికి చెందిన పెదపాటి రాంబాబును 30 లీటర్ల సారాతో పట్టుకున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి -కరప

కరప గ్రామానికి చెందిన ఒక బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ టి.సునీత తెలిపారు. కరప హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న బాలిక ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం ఇంటిలో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో తల్లి ఫిర్యాదు మేరు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మల్లాడికి శుభాకాంక్షలు తెలుపుతున్న సిఎం రంగసామి

మల్లాడికి సిఎం రంగసామి పుట్టిన రోజు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగసామి సోమవారం పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మల్లాడి గృహంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, ఘనంగా సత్కరించారు. మంత్రి కె.లక్ష్మీనారాయణన్, ప్రభుత్వ విప్ ఎకె ఆర్ముగం, ఎంఎల్ఎలు ప్రకాష్, భాస్కరన్ తదితరులు సిఎం వెంట వచ్చి మల్లాడికి శుభాకాంక్షలు తెలిపారు. పుదుచ్చేరి అసెంబ్లీ ఆవరణలో స్పీకర్ సెల్వం మల్లాడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

తాగునీటి కోసం గ్రామస్తుల ఆందోళన

ప్రజాశక్తి-తాళ్లరేవు

తాగునీటి కోసం మహిళలు ఆందోళన చేపట్టారు. గత 15 రోజులుగా పోలేకుర్రు పంచాయితీ చినబొడవసల్లి గ్రామానికి తాగునీరు సరఫరా కావడం లేదని వాపోయారు. దీంతో ప్రైవేటు వాటర్ ప్లాంట్ నుంచి తాగునీరు కొనుగోలు చేసుకుంటున్నట్లు తెలిపారు. దీంతో గ్రామంలోని వాటర్ ట్యాంకు వద్ద మండుటెండలో ఖాళీ బిందెలతో ధర్నా చేశారు. గ్రామానికి ఉప్పంగల రక్షిత తాగునీటి పథకం నుంచి తాగునీరు సరఫరా సరఫరా అవుతోంది. వాటర్ ట్యాంక్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం, ఉప్పంగల నుంచి పంపింగ్ సక్రమంగా చేయకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తిందని గ్రామస్తులు మాతా లక్ష్మి, తిరుకోటి అప్పయ్యమ్మ, గుత్తాల రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో మాతా జీవానందం, కొంకే శ్రీనివాసరావు, పెండెం వీరబాబు, శేఖర్, చంద్రశేఖర, లోవ, శాంతకుమారి, వరలక్ష్మి పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఎస్ఐ చొరవతో ఆశ్రమానికి వృద్ధుడు

ప్రజాశక్తి - సామర్లకోట

ఏలూరు గ్రామానికి చెందిన 79 ఏళ్ళ వృద్ధుని సామర్లకోట ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు కాకినాడ ప్రతాప్ నగర్ ప్రాంతంలో ఉన్న వృద్ధాశ్రమంలో చేర్పించారు. ప్రధమ మండలం ఏలూరు ప్రాంతానికి చెందిన వాకపల్లి చిన్న రాజులు జీవనం కష్టమవుతున్న నేపధ్యంలో అతనిని సాకేందుకు బంధువులు ఎవరూ లేని కారణంగా అతనిని కాకినాడ వృద్ధాశ్రమంలో చేర్చించే విషయంలో ట్రాఫిక్ ఎస్ఐ గరగారావు కృషి చేశారు.

కూటమి ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత

మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

కూటమి ప్రభుత్వ విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్ అన్నారు. జిల్లాలో పదో తరగతి, ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం శ్రీ త్యాగరాజు నారాయణ సేవా దాస సమితి హాల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు నిమ్మల, కందుల హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ విద్యారంగానికి అత్యధికంగా నిధులను మంజూరు చేస్తూ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు. జిల్లాలో 169 మందికి షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రదానం చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని 19 మండలాల్లో, మండలానికి ఆరుగురు చొప్పున విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్ధిని విద్యార్థులకు అవార్డుతో పాటు రూ.20 వేల నగదు పారితోషకము, మెడల్, ప్రశంసా పత్రం అందజేస్తున్నామని తెలియజేశారు.

పురస్కారాలు అందజేస్తున్న మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విద్యార్థుల నుంచి రాజకీయ నాయకులు స్ఫూర్తి పొందాలని చెప్పారు. విద్యార్థులు అవార్డులు పొందిన తరుణంలో ప్రజాసేవలో తమకి ప్రతిభ పురస్కారాలు దక్కాలని ఆకాంక్షించారు. గత విద్యా సంవత్సరంలో జిల్లా 23వ స్థానంలో ఉంటే ఈ సంవత్సరం ఆరవ స్థానంలో నిలిచిందని, ఇది చాలా గొప్ప విషయం అన్నారు. కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ పరీక్షలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్ధిని, విద్యార్థులను ఒకచోటకు చేర్చి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకమన్నారు. ప్రతి విద్యార్థి ఈ విజయ పరంపరను, కొనసాగించాలన్నారు. కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ.. కఠోర శ్రమ, క్రమశిక్షణ విజయానికి ముఖ్యమైన అవసరమన్నారు. సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎంఎల్‌సి సోము వీర్రాజు, ఎస్‌సి కమిషన్ చైర్మన్ జవహర్, జెసి చిన్నరాముడు, ఆర్‌డిఒ కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

జులై 4న పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ

విలేకర్ల సమావేశంలో మాజీ ఎంపీ హర్షకుమార్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణసభ జులై 4న నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీ జివి.హర్షకుమార్ చెప్పారు. ప్రవీణ్ పగడాలది ప్రమాదం కాదు హత్య అని ఏళ్ళ ప్రతి ఒక్కరూ కూ మతాలకతీతంగా ఈ సభకు హాజరుకావాలని ఆయన కోరారు. రాజీవ్ గాంధీ కళాశాల సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇది ప్రమాదం అయితే పాస్టర్ ప్రవీణ్ పగడాల ఇంటి నుంచి బ్యాగ్, ల్యాప్ టాప్ ఎందుకు తీసుకువెళ్లారని ప్రశ్నించారు. కోర్టు సూచనల మేరకు పోలీసులు ఎటువంటి ఇబ్బందులు, ఆటంకాలు కల్పించకుండా సభకు అనుమతి ఇవ్వాలని కోరారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఏడాదైనా ఒక్క గ్యాస్ సిలిండర్ తప్ప మరే పథకం అమలు చేయలేదన్నారు. ఇది ప్రజలను మోసం చేయడమేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులపై దాడులు పెరిగాయని, ఎదిరించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారన్నారు. డిఎస్‌సికి 45 రోజుల గడువు ఇవ్వకుండా నెల రోజుల్లోనే పరీక్షలను నిర్వహిస్తున్నారన్నారు. సహేతుకంగా లేని ఎస్‌సి వర్గీకరణ రిజర్వేషన్ల కారణంగా డిఎస్‌సి పూర్తిస్థాయిలో జరుగుతుందనే విషయం ప్రభుత్వానికి తెలుసని ఆయన అన్నారు. పోలవరం పూర్తి కాకుండా బనకచర్ల ప్రాజెక్టు చేపట్టరాదని హర్షకుమార్ డిమాండ్ చేశారు. చంద్రబాబు కమిషన్ల కోసమే రూ.82 వేల కోట్ల ఈ ప్రాజెక్టు కోసం ఉవ్విళ్లూరుతున్నారని విమర్శించారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్నమాజీ ఎంపీ హర్ష

రాజధాని అమరావతిపై తప్పుగా మాట్లాడిన వారిని రాజధాని మహిళలు చెప్పుతో కొట్టాలని హర్షకుమార్ సూచించారు. రాజధాని కోసం మరో 40 వేల ఎకరాలు ఎందుకు కావాలో చంద్రబాబును మహిళా రైతులు ప్రశ్నించాలని హర్షకుమార్ కోరారు.

రేషన్‌కి నగదు బదిలీ వద్దు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ సరుకులకు బదులుగా నగదు బదిలీ అమలు చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని శ్రీమతి సరోజినీ నాయుడు మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు నల్లా భ్రమరాంబ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. రోజు రోజుకూ పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలని, చౌక డిపోల ద్వారా తక్కువ ధరలకు నిత్యావసర సరుకులను ప్రభుత్వమే అందించాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కాని కూటమి ప్రభుత్వం చౌక డిపోల ద్వారా ఇవ్వాల్సిన కందిపప్పు, చింతపండు, పంచదార, గోధుమపిండి, వంటనూనెను నిలిపేసిందన్నారు. బియ్యం, పంచదార మాత్రమే ఇస్తుందన్నారు. ఇప్పుడు బియ్యానికి బదులుగా నగదు పంపిణీ చేసేందుకు చూస్తుందన్నారు. నాసిరకం బియ్యం ఇవ్వడం వల్ల కొంతమంది దళారులకు అమ్ముతున్నారనే కారణంతో మొత్తానికే బియ్యాన్ని ఆపేయాలనే ప్రయత్నాలు విరమించుకోవాలన్నారు. అన్ని నిత్యావసర వస్తువులన్నీ ప్రజా పంపిణీ సంస్థ ద్వారా ప్రజలకు అందించాలని ప్రజా పంపిణీ వ్యవస్థను బలహీన పరిచే చర్యలను విరమించాలని, పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నగరాన్ని అభివృద్ధి చేస్తున్నాం...

రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే సుందరమైన నగరాన్ని ప్రజలు చూస్తారని రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 42వ డివిజన్ ఎలైట్ శాస్త్రి మార్గంలో రూ.35 లక్షలతో నిర్మించే బిటి రోడ్డు పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నగరంలో ఏ ప్రాంతంలో చూసినా ప్రస్తుతం అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రజలకు అవసరమైన పనులను మాత్రమే చేస్తున్నామన్నారు. కూటమి అధికారంలోకొచ్చాక నగరంలో సుమారు రూ.250 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నగరాభివృద్ధే ధ్యేయంగా తాము పని చేస్తున్నామన్నారు. నగర ప్రజల 15 ఏళ్ల కల సాకారం కోసం గోదావరి గట్టున రివర్ ఫ్రంట్ పనులు జరుగుతున్నాయన్నారు. నగరంలోని 35 పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే ఆరోగ్యకరమైన రాజమహేంద్రవరం కోసం తాము కృషి చేస్తున్నామన్నారు. ఏదేమైనా గ్రీన్ రాజమండ్రి, ఆరోగ్య రాజమండ్రిని ప్రజలు త్వరలోనే చూస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కేతన్ గార్గ్ ...శ్రీనివాస్ డివిజన్ ఇన్‌ఛార్జి మళ్ల వెంకటరాజు, నాయకులు కెవి.శ్రీనివాస్, సావిత్రి, వానపల్లి శ్రీనివాస్, కొండబాబు, మహబూబ్ ఖాన్, సలాది ఆనంద్, జవ్వాది మురళీ, పాలవలస భద్రం తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ అధ్యయనంతో నాణ్యమైన దిగుబడులు

ప్రజాశక్తి - రాజానగరం

నేలలు, వాటిని సారవంతం చేసే విభిన్న పద్ధతులను శాస్త్రీయంగా అధ్యయనం చేసి ఆచరిస్తే, నాణ్యమైన, అధిక దిగుబడులు సాధించొచ్చని ఏరువాక కేంద్రం, గోదావరి జిల్లా ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకటనరసింహారావు తెలిపారు. తూర్పు గోదావరి, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో పనిచేసే ప్రతిష్ఠాత్మక వ్యవసాయ పరపతి సంఘ ప్రతినిధులకు సమగ్ర పోషక యాజమాన్యంపై 15 రోజుల సర్టిఫికెట్ కోర్సులో భాగంగా సోమవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దివాన్ చెరువులోని ఏరువాక కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. జిల్లా ముఖ్య వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార సంఘ అధికారి జగన్నాథరెడ్డి, కోనసీమ అధికారి భారతి, జిల్లా వనరుల ఎడిఎ ఎస్.జయరామకృష్ణ, వివిధ వ్యవసాయ సంఘ ఎరువుల డీలర్స్ పాల్గొన్నారు. ప్రధాన శాస్త్రవేత్త డా. మానుకొండ శ్రీనివాస్ అతిథులను వేదికపైకి ఆహ్వానించారు.

మాట్లాడుతున్న ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ వెంకటనరసింహారావు

ఈ కార్యక్రమం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ చల్లా వెంకటనరసింహారావు, డాక్టర్ మానుకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరసింహారావు మాట్లాడారు. నేలలు, నేల ఫలదత, ఎరువుల వాడకం, సమస్యాత్మక భూముల సవరణ, జీవన ఎరువులు వంటి పలు అంశాలపై శిక్షణ ఇచ్చామన్నారు. మొదటిరోజు శిక్షణ లో భాగంగా డాక్టర్ మానుకొండ శ్రీనివాస్ నేలలు, రకాలు, వివిధ పంటలకు అవసరమయ్యే పోషకాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర ర్యాలీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లా వ్యాప్తంగా సోమవారం యోగాంధ్రలో భాగంగా ర్యాలీలు జరిగాయి. ఈ ర్యాలీల్లో వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం : సోమవారం స్థానిక వై జంక్షన్ నుంచి దేవిచౌక్ వరకు తిరిగి వై జంక్షన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జెసి చిన్నరాముడు హాజరై మాట్లాడారు. 2.100 మందితో నగరంలో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సంస్థ ఎస్ఇ టి.తిలక్ కుమార్, వైద్యాధికారి కోమలి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, ఎల్‌డిఎం డివి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **సీతానగరం :** మండలంలో యోగాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం సీతానగరం బస్టాండ్ కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. ఎంపిడిఒ భారతి లక్ష్మి వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. **గోకవరం :** యోగాంధ్రతో ఆరోగ్యమని గోకవరం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పిట్టా అరుణ్ అన్నారు. యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆకుల కాశీ, టిడిపి సత్యనారాయణ, పెనుమచ్చ అచ్యుయ్య, కొత్తపల్లి సత్యనారాయణ, డాక్టర్ ప్రసాద్, పోలీస్ కర్రి అవ్వియి, వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. **దేవరపల్లి :** దేవరపల్లి ఆధ్వర్యంలో ఎంపిడిఒ ఎన్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం మానవహారంలో మానసిక... ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తహశీల్దార్ ఎం.శ్రీనివాస్,

ర్యాలీలో పాల్గొన్న జెసి చిన్నరాముడు తదితరులు

విద్యుత్ శాఖ ఎఇ, పంచాయతీ రాజ్, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు. **పెరవలి :** జాతీయ రహదారిపై యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ గంగోలు సీతమ్మ, టిడిపి మండల అధ్యక్షులు అతికాల శ్రీను, ఎంపిపి కె.సీతారామప్రసాద్, ఎంపిటిసి సభ్యులు రాయపాటి ప్రమీల, తహశీల్దార్ డి.అచ్యుతకుమారి, ఎంపిడిఒ పద్మజ పాల్గొన్నారు. **ఉండ్రాజవరం :** భారీ ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞలు నిర్వహించారు. తహశీల్దార్ పి.ఎన్.డి.ప్రసాద్, ఎంపిడిఒ వివిఎస్.రామారావు, ఇఒపిఆర్‌డి, ఎంఇఒలు, ఇతర శాఖ సిబ్బంది పాల్గొన్నారు. **నిడదవోలు :** నిడదవోలు పురపాలక సంఘం ఆధ్వర్యంలో యోగాంధ్ర మాస్ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో యోగా గురువు సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ టి.కృష్ణవేణి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మెప్మా సిబ్బంది, కౌన్సిలర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కావడమే లక్ష్యం

ఎపిఇఎపి 9వ ర్యాంకర్ శ్రీరామ్

ప్రజాశక్తి - చాగల్లు

డాక్టర్ కావాలన్నదే తన లక్ష్యమని అగ్రికల్చర్ రాష్ట్ర 9వ ర్యాంకర్ కొడవటి మోహిత్ శ్రీరామ్ అన్నారు. ఎపిఇఎపి సెట్‌లో చాగల్లు గ్రామానికి చెందిన కొడవటి మోహిత్ శ్రీరామ్ స్టేట్ తొమ్మిదో ర్యాంకును సాధించిన విషయం విదితమే. ఈ ర్యాంకు రావడం పట్ల శ్రీరామ్ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. తండ్రి సత్యనారాయణ మాట్లాడుతూ తమది రైతు కుటుంబమన్నారు. తన భార్య బికాం చదివిందని తెలిపారు. తన కుమారుని కూడా ఉన్నత చదువులు చదివించాలనే కోరికతో కష్టపడ్డానన్నారు. శ్రీరామ్‌కు 9వ ర్యాంకు రావడం వెనుక తన భార్యం కష్టం ఎంతో ఉందన్నారు. ర్యాంకర్ మోహిత్ శ్రీరామ్ మాట్లాడుతూ ఒకటో తరగతి రెండవ తరగతి వరకు చాగల్లు సుగర్ ఫ్యాక్టరీ శ్రీ వెంగళపూడి రామకృష్ణ స్కూల్లో చదువుకున్నానని తెలిపారు. మూడో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు నిడదవోలు శశిలో చదువుకుని 9వ తరగతి నుంచి నుండి ఇంటర్మీడియట్ వరకు విజయవాడలోని శశిలో చదివానన్నారు. 2023లో పాలిటెక్నిక్‌లో స్టేట్ ఫస్ట్ వచ్చిందన్నారు. డాక్టర్ చదవాలనేది తన కోరిక అన్నారు. అగ్రికల్చర్ ఫార్మసీలో ర్యాంకు సాధించినప్పటికీ డాక్టర్ కావాల్సిన నీట్‌లో ర్యాంకు వస్తుందని ఆకాంక్షించారు.

'మానవత' చైర్మన్‌గా ఆలపాటి లక్ష్మణరావు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం మానవత స్వచ్ఛంద సేవాసంస్థ 2025-26 సేవా సంవత్సరానికి సంబంధించి నూతన చైర్మన్‌గా ఆలపాటి లక్ష్మణరావు ఎన్నికయ్యారు. భీమడోలులో జరిగిన మానవత సమావేశంలో మానవత వ్యవస్థాపకులు ఎస్.రామచంద్రారెడ్డి నూతన పాలకవర్గంతో సోమవారం ప్రమాణస్వీకారం చేయించారు. చైర్మన్ ఆలపాటి లక్ష్మణరావు, కో-ఛైర్మన్ కంఠమని రామకృష్ణ, కన్వీనర్ దొడ్డ రాజు, ప్రెసిడెంట్ జుజ్జవరపు వెంకటకృష్ణప్రసాద్, సెక్రటరీ వర్తినేని సూరిబాబు, ట్రెజరర్ జుట్టా కృష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ కోడూరి వెంకటరాయుడు, జాయింట్ సెక్రటరీ పచ్చిపులును ప్రసాద్‌లతో పాటు పలువురు ఇసీలుగా ప్రమాణ స్వీకారం చేశారు.

ఘనంగా ఎంపిపి పోసిరాజు పుట్టినరోజు

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి ఎంపిపి జొన్నకూటి పోసిరాజు పుట్టినరోజు సోమవారం ఆయన కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఎంపిపి ఛాంబర్‌లో జరిగిన ఈ వేడుకల్లో ఎంపిడిఒ రమణ, కార్యాలయ పర్యవేక్షణ అధికారి నిర్మల, ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అధికారి ఆఫీసర్ ఎఇ సూర్యనారాయణ, ఎన్‌ఆర్‌జిఎస్ ఎపిఒ రమాదేవి పలు శాఖలు అధికారులు పాల్గొన్నారు. ఎంపిపికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. దైస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ జొన్నకూటి ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో పాత్రికేయులు ఎంపిపికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపిపికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న సిబ్బంది

70 మందికి టిబి నిర్ధారణ వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇంటెన్సిఫైడ్ టిబి క్యాంపెయినింగ్‌లో భాగంగా కానూరు పంచా యతీ కార్యాలయం వద్ద 70 మందికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కె.హేమరాజ్ మాట్లాడారు. క్షయ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. రెండు వారాలకు మించిన దగ్గు, బరువు తగ్గడం, రాత్రి పూట జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. టిబి సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ ఆశాజ్యోతి మాట్లాడుతూ టిబి బాధితులకు పోషకాహారం అందించడానికి దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భవాని మధు పూర్ణచంద్, ఎంపిహెచ్ఎస్ కె.నాగేశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పి పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపులో మాట్లాడుతున్న డాక్టర్ కె. హేమరాజ్

PUBLIC NOTICE

Notice is hereby issued on behalf of Kaladi Ramya Manasa, daughter of Sri Kaladi Koteswara Rao and Smt. Kaladi Gowri Lakshmi, a student of St.Joseph's Convent School, Kakinada (School Code: AP024), who appeared for the ICSE Class X Examination - 2025, conducted by the Council for the Indian School Certificate Examinations (CISCE), New Delhi. Her Pass Certificate cum Statement of Marks (Certificate No. TY 40009502; Index No. 1255186/077 010478; Unique ID: 8608341) contains the following incorrect entries:
1. Name: Recorded as "Ramya Manasa Kaladi"
2. Mother's Name: Recorded as "Kaladi Gowari Lakshmi"
The correct details, based on her Birth Certificate, are:
*Name of Candidate: Kaladi Ramya Manasa
*Mother's Name : Kaladi Gowri Lakshmi
*Father's Name : Kaladi Koteswara Rao
All concerned authorities and stakeholders are hereby requested to update the academic records of the candidate accordingly.
The Parents of the candidate have submitted an affidavit stating that the above corrections are accurate, duly supported by official records, and have undertaken full responsibility for them. They have also indemnified both CISCE and St. Joseph's Convent School, Kakinada from any claims, disputes, or liabilities arising therefrom.
This Public Notice is issued solely for informing all concerned parties and does not constitute any admission of liability by CISCE or St. Joseph's Convent School.
Any objection to the proposed corrections must be submitted in writing to the undersigned within seven(7) days of the publication of this notice. If no objections are received within this period, the applicant shall proceed with the correction process, and no further objections will be entertained thereafter.
KARRA VENU, ADVOCATE
Kakinada. #6-3-30, Dantuvari Street,
Dt:09-6-2025 Kakinada. Cell: 9849548272

IN THE COURT OF THE IV ADDITIONAL JUDICIAL FIRST CLASS MAGISTRATE COURT KAKINADA
O.S. No. 23/2025
Between :
BANK OF BARODA,
Jawahar Street Branch, Kakinada,
Represented by its Authorized Signatory Vijay Hemanth Saladi ...Plaintiff
and
1) M/s. Veerabhadra Mahila Shakthi Sangam, Rep. by its President Pinapothu Venkata Lakshmi
2) M/s.Veerabhadra Mahila Shakthi Sangam, Rep. by its Secretary Peminaldi Kanaka Mahalakshmi
3) Chekka Kanka Mahalakshmi
4) Dooda Durga
5) Maddi Sesha Ratnam
6) Chekka Rama Lakshmi
7) Gabu Naga Ratnam
8) Avanigadda Devi
9) Kamana Lakshmi
10) Tenkani Bhavani ...Defendants
పై నంబరి కేసు O.S.No. 23 of 2025 లో కోర్టు వారి ఆర్డర్ ప్రకారము మీకు ఎన్ని ప్రయత్నములు చేసిననూ మీకు సమన్లు అందని పక్షమున 1,2,3,4,8 & 9 ప్రతివాదులు అందుకొని యెడల కోర్టు వారి ఆర్డర్ ప్రకారము మీకు ఈ పేపర్ ద్వారా తెలియజేయడమేమనగా తేది. 20-06-2025 తేదీన ఉదయం 10.30 గం॥లకు కాకినాడ కోర్టు వారి యెదుట హాజరు కావలెను. తేది.20-06-2025 న, 10.30 నిమిషములకు మీరు అనగా 1,2,3,4,8 & 9 ప్రతివాదులు స్వయంగా గాని లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గాని కోర్టు వారి యెదుట హాజరు కాని యెడల ఈ కేసు ఏకపక్షముగా విచారించబడును. తేదీ ప్రకారము మీ అనగా 1,2,3,4,8 & 9 ప్రతివాదుల పరోక్షముగా తీర్పు ఇవ్వబడును అని తెలియజేయడమైనది.
వక్కలంక సత్యనారాయణమూర్తి
P(V), వాద్రేక్త్రీ, M(T)రాజశ్రీ, T.S. రత్నకర్, లక్ష్మీశ్రీ,
డో.నెం.7-9-29, సాంబమూర్తి వీధి,
రామారావుపేట, కాకినాడ.సెల్: 98490 12112

పడిపోయినది

సామర్లకోట పట్టణానికి చెందిన చిలక సాయి సత్య వెంకటేశ్వరరావు తెలియజేయునది ఏమనగా, నాకు సామర్లకోటలో సర్వే నెంబర్ 449/5 లో ఎ. 1-00 సెంట్లు వ్యవసాయ భూమి కలదు. దీనికి సంబంధించిన దస్తావేజులు తేది. 05-5-2025న జిరాక్స్ నిమిత్తం సామర్లకోట మెయిన్‌రోడ్‌లో తీసుకుని వెడుతుండగా పడిపోయినవి. దొరికిన వారు క్రింది అడ్రసుకు అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.
ఇట్లు
చిలక సాయి సత్య వెంకటేశ్వరరావు
సామర్లకోట, కాకినాడ జిల్లా
సెల్: 8885331213

ఒరిజినల్ దస్తావేజు పోయినది

నా ఒరిజినల్ రిజిస్టర్డు దస్తావేజు నెంబరు 1638 ఆఫ్ 1990, తేది. 06-03-1990, SRO, రాజమండ్రిలో రిజిస్టర్డు అయిన పాతది స.నెం. 340 కు ఇప్పటి ఆర్.స. నెం. 309, దాఖలు య. 2-94 లో ఉత్తర దిశ యం. 1-17 సెంట్లు నా తాలూకు భూమికి సంబంధించిన శ్యామలానగర్ సెంటర్, రామాలయం, రాజమహేంద్రవరంలోని జిరాక్స్ సెంటర్ వద్ద డి. 01-05-2025 తేదీ ఉదయం సుమారు 10 గంటలకు మా ఇంటి వద్ద నుంచి వెళ్ళుచూ జిరాక్స్ సెంటరుకు చేరి సరికి సదరు దస్తావేజులు పోయినవి. ఎవరికైనా దొరికినచో రెండు రోజులలోగా నాకు అందచేయగలరు.
యేరుకొండ శ్యామ సుందరరావు
డో.నెం. 78-15-14, ధనలక్ష్మి టెక్స్‌టైల్స్ వీధి,
శ్యామలానగర్, రాజమహేంద్రవరం
సెల్: 9885388244

నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం

ఆర్.ఓ.సి.నెం. 12285/2002-ఎ16 తేది. 03-06-2025

వేలము నోటీసు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు సంబంధించిన తుమ్మలావ ప్రాంతములో గల డా॥ బి.ఆర్.అంబేద్కర్ కమ్యూనిటీ హాలును స్థానికం చేయబడిన తేదీ నుండి లేదా నగరపాలక సంస్థ నిర్ణయించిన తేదీ లగాయితూ 3 సంవత్సరములు కాలపరిమితి నెలసరి అద్దె చెల్లించు ప్రాతిపదికపై ఆసక్తిపరులు గుత్త హక్కును వేలంపాట ద్వారా ప్రాతిపదికపై వేలమును నగరపాలక సంస్థ కార్యాలయము నందు ది.20-06-2025 తేదీన నిర్వహించబడును.

వేలములో పాల్గొనుటకు ఆసక్తి గలవారు ఉంటుందో అనుకొనే పట్టికలో చూపిన ప్రకారము ధరావత్తు సొమ్ము కమీషనరు, నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం వారి పేరున డిమాండు డ్రాఫ్టు మరియు మూడు సంవత్సరములు కాలమునకు బ్యాంకు గ్యారంటీ తీసుకొని నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగములో ది.19-06-2025 వ తేది సాయంత్రం గం.4:00 లోపు దరఖాస్తు దాఖలు చేయవలెను. చెక్కులు స్వీకరించబడవు. ధరావత్తు (డిమాండ్ డ్రాఫ్ట్), బ్యాంకు గ్యారంటీ, ఆధార్ జిరాక్సులతో దరఖాస్తు దాఖలు చేయవలెను. దరఖాస్తు దాఖలు పరిచిన వారిని మాత్రమే వేలములో పాల్గొనుటకు అనుమతించబడును. వేలం కమిషనరు గారిచే గాని, లేదా వారి అధీకృత అధికారి వారిచే గాని నిర్వహించబడును. వేలములో పాల్గొనువారు నగరపాలక సంస్థకు ఏ విధమైన బకాయిలు ఉండరాదు మరియు నగరపాలక సంస్థకు సంబంధించి ఏ విధమైన కోర్టు కేసులు కలిగియుండరాదు.

వేలములో భాయపరచిన నెలవారీ అద్దెతో పాటు 3 నెలల అద్దె (జి.ఎస్.టి. అదనము) అద్వాన్సుగా 7 దినములలోగా చెల్లించవలెను మరియు అగ్రిమెంటుపై సంతకము చేయవలెను. నగరపాలక సంస్థ నిర్ణయించు అద్దెపై జి.ఎస్.టి. తో కలిపి చెల్లించవలెను. మొదటిసారి లీజు కాలము 3 సంవత్సరములు, తదుపరి 3 సంవత్సరములకు కమిషనరు వారి అనుమతితో లీజు పొడిగించవచ్చును. 3 సంవత్సరముల తదుపరి వేలములో ఖరారైన అద్దెకు 33 1/3 శాతం పెంపుదల (లేదా) మార్కెట్ విలువపై 10% సంవత్సరము అద్దెగా లేదా పరిసర ప్రాంతాలలోని వేలముకు అద్దెల వాటిపై పెంపుదల చేయవలెను. ఎన్ని హెచ్చింపు నిబంధనలు లీజు పొడిగించబడును. లీజుకాలము గరిష్ఠముగా 25 సంవత్సరములు వరకు మాత్రమే పొడిగించబడును. తదుపరి, కమ్యూనిటీ హాలును నగరపాలక సంస్థకు విధిగా అప్పగించవలెను. వేలమును వాయిదావేయుటకు లేదా రద్దుచేయుటకు కమిషనరు వారికి పూర్తి అధికారం కలదు. మరియు నగరపాలక సంస్థ విధించు అన్ని ఇతర షరతులకు లోబడి వేలము నందు పాల్గొనవలెను. ఇతర వివరములు తెలుసుకోదలచినవారు ఆఫీసు పనివేళలలో నగరపాలక సంస్థ కార్యాలయంలో సంస్థ రెవెన్యూ విభాగము నందు రెవెన్యూ అధికారి-1 వారిని సంప్రదించవచ్చు.

సం/- కమిషనరు, నగరపాలక సంస్థ, రాజమహేంద్రవరం

In the Court of the Principal District Judge Cum Appellate Authority of A.P., Tenance Act, East Godavari District at Rajamahendravaram
I.A. 1739/2023, I.A. 1990/2023
I.A. 1992/2023 in ATA 20/2019
Between:
1. Nimmakayala Mangayamma (died)
2. Nimmakayala Padmavathi and 3 Others ...Petitioners
AND
1. Matta Sekhar Babu
2. Rayudu Venkata Ramana ...Respondents
R-3: Nimmakayala Bhadra Veera Ganga Rao, S/o. late Venkata Narasimha Rao, Hindu, aged 43 years, Resident of Andrangi Village, Kajuluru Mandal, Kakinada Dist.,
R-4: Nimmalkayala Donga Surya Venkata Prasad, S/o. late Venkata Narasimha Rao, Hindu, aged 40 years, Resident of Andrangi Village, Kajuluru Mandal, Kakinada Dist.,
పై నంబరు పిటిషన్‌లో 3, 4 రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా పంపిన నోటీసులు సర్వ్ కానందున ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా కేసు తేది. 25-6-2025 నం॥ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల సదరు పిటిషన్ మీ పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
P.V.RAMACHANDRA RAO
Advocate, Rajahmundry

ప్రకటన

కీ॥శే॥ శ్రీ వాతాడి లక్ష్మణస్వామి (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, చల్లపల్లి గ్రామపంచాయితీ, వాసాలతిప్ప గ్రామ కాపురస్తులు వాతాడి లక్ష్మణస్వామి (లేటు), భార్య అచ్చయ్యమ్మ ద్వారాయిచ్చిన ఇచ్చిన ప్రకటన. నా భర్త వాతాడి లక్ష్మణస్వామి 03-03-2023 సంవత్సరంలో ముమ్మిడివరం మండలం, ఎన్.హెచ్. 216 జాతీయ రహదారి ప్రక్కగా కొలనులో ప్రమాదంలో మరణించారు. వీరి మరణం పంచాయితీలో నమోదు కాలేదు. ఎవ్వరైనా అభ్యంతరములు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.
ఇట్లు: వాతాడి అచ్చయ్యమ్మ
వాతాడి లక్ష్మణస్వామి, 5-11-092,
సాయి నగర్, యానం, పుదుచ్చేరి
పిన్: 533464, సెల్: 6300690627

ప్రజాశక్తి

డా॥ పి.చిరంజీవినీ కుమారి సంస్మరణ

ప్రత్యేక అనుబంధం

తూర్పుగోదావరి, కాకినాడ
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలు
9 జూన్ 2025
Advt.feature

బతుకు బడిలో... అమ్మ ఒడి

చిరంజీవిని...

కాకినాడలో జరిగిన 'నవసమాజం కోసం' పుస్తకావిష్కరణలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు తదితరులతో చిరంజీవినీకుమారి

'తూర్పు' తీరంలో ఎన్నో తరాలను తీర్చిదిద్దిన సుజ్ఞాని ఆమె. సాహిత్య శిఖరం ఆమె.. విద్యా కుసుమాల్లో మేలిమి పరిమళం ఆమె.. బతుకునిచ్చే పాఠాలు, జీవన వికాసానికి పాటవాలు నేర్పిన ఉపాధ్యాయినిగా.. విద్య, సాహిత్య, సేవా రంగాలను సమాజహితంగా ఏలిన మహారాణిగా... సామాజిక దృక్పథమై అనేక వేదికలపై వినిపించిన సబలవాణి.. కాకినాడ ఐడియల్ విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ చిరంజీవినీకుమారి. అభ్యుదయవాదిగా... సాహితీవేత్తగా.. సామాజికవేత్తగా ఇలా అన్ని రంగాల్లోనూ ఆమెది చెరగని ముద్ర. నేడు భౌతికంగా దూరమైనా... ప్రజల మదిలో ఆమె ఎప్పుడూ చిరంజీవినే.

కీ॥శే॥ శ్రీమతి డా॥ పి.చిరంజీవినీ కుమారి గారు
Secretary & Correspondent, IDEAL Group of Colleges
జననం: 31-03-1932 మరణం: 01-06-2025

శ్రద్ధాంజలి

ప్రముఖ విద్యావేత్త, మానవతావాది, ఐడియల్ విద్యాసంస్థల అధినేత,
భాషా - సాహిత్యం, చరిత్ర, సాంస్కృతిక రంగాలలో మహిళా సాధికారిత,
ప్రజా సైన్సు, గ్రంథాలయ ఉద్యమాల ద్వారా సమాజ వికాసం
కోసం విశేష కృషి చేసి, అనేక ఉన్నత పురస్కారాలు అందుకొన్న
కవయిత్రి, రచయిత్రి

డా॥ పి.చిరంజీవినీ కుమారి గారు

Secretary & Correspondent, IDEAL Group of Colleges

మన మధ్య లేకపోయినా ఆవిడ ఆలోచనలు, సేవా తపన,
విద్య పట్ల ఉన్న మమకారం ఎప్పటికీ మాతో ఉండిపోతాయి.
ఆమె మరణం విద్యారంగానికి తీరని లోటు.
ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని
మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాం...

"కన్నీటి నివాళులు"

ఐడియల్ విద్యాసంస్థలు
యాజమాన్యం మరియు అధ్యాపక బృందం

మదర్ ఆఫ్ కాకినాడ...చిరంజీవినీకుమారి



ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

చిరంజీవినీ కుమారి.. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు... ప్రవాస భారతీయులకు సుపరిచితమైన పేరు.. అభ్యుదయవాదిగా, సాహితీవేత్తగా, విద్యావేత్తగా ఇలా అన్ని రంగాల్లోనూ ఆమెకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. కాకినాడలోని ఐడియల్ విద్యాసంస్థల కరస్పాండెంట్, కార్యదర్శి డాక్టర్ పి.చిరంజీవినీకుమారి(94) ఈ నెల1న భౌతికంగా దూరమయ్యారు. మరణించే వరకూ తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారు ఆమె. భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా... దిక్సూచీగా నిలిచారు ఈ 'మదర్ ఆఫ్ కాకినాడ'. ఈ సమయంలో ఆమెను స్మరించుకోవడం ప్రతి తెలుగువాడి కర్తవ్యం.

1932 మార్చి 31న చిరంజీవినీకుమారి జన్మించారు. ఆమె భర్త పేరు పాలెపు శర్మ.. స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన కొన్నేళ్ల క్రితమే మరణించారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు పిబిఎన్.గోపాల్ వృత్తి రీత్యా వైద్యుడు. ప్రస్తుతం విదేశాల్లో ఉంటున్నారు. చిన్నకుమారుడు పిఎస్ఎస్.కిరణ్ కాకినాడలోనే ఉంటూ కుటుంబ వ్యాపారాలు చూసుకుంటున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా చిరంజీవినీకుమారి గుర్తింపు పొందారు. మానవ మనుగడకు మూలాలే ప్రధానమని, వాటిని మరిచిపోరాదని ఎప్పుడూ అంటుండేవారు. వివిధ వేదికల్లో మానవ విలువలపైనే ఆమె ఎక్కువగా ప్రసంగించేవారు. మానవ సంబంధాలు మృగ్యమైపోతున్నాయని వాటిని కాపాడాలని పదేపదే చెప్పేవారు.

సాహితీవేత్తగా ఆమె చేసిన కృషి ఎనలేనిది. తూర్పుగోదావరి జిల్లా రచయితల సంఘం కార్యదర్శిగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలో భాషా సాహిత్యాభివృద్ధికి విశేష కృషి చేశారు. ఐడియల్ కళాశాలలో తెలుగు భాషను మా త్రమే ద్వితీయ భాషగా కొనసాగిస్తూ తెలుగు భాషా సంస్కృతి వికాసానికి ఎనలేని సేవలందించారు.మహాకవి శ్రీశ్రీ స్తపతి, వెయ్యేళ్ల తెలుగు సాహిత్య వేడుకలు, డాక్టర్ గరికిపాటి నరసింహారావు మొదటి సహస్రావధానం మొదలైన కార్యక్రమాలు ఐడియల్ విద్యాసంస్థల ఆధ్వర్యంలోనే నిర్వహించారు. కాకినాడ రూరల్ మండలంలోని కొవ్వాడ గ్రామాన్ని దత్తత తీసుకుని అక్కడ యువతకు ఉపాధికి కృషి చేశారు.

విద్యారంగంలో విశేష కృషి

కాకినాడ జిల్లా కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో ఆంగ్ల అధ్యాపకురాలిగా కొంతకాలం పనిచేసిన చిరంజీవినీకుమారి డాక్టర్ పివిఎన్.రాజుతో కలిసి 1970లో ఐడియల్ జూనియర్ కళాశాలను ప్రారంభించారు. ఎన్నో తరాలకు విద్యను అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది ప్రముఖులు ఈ కళాశాలలో ఒకనాటి విద్యార్థులే. జూనియర్ కళాశాల స్థాయి నుంచి డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యను సైతం అందించేస్థాయికి ఐడియల్ విద్యాసంస్థలు ఎదిగాయి. దీని వెనుక చిరంజీవినీకుమారి అవిరళ కృషి ఉంది. ఆమె కాకినాడలోని అన్నవరం సత్యవతీదేవి మహిళా కళాశాల ఫౌండర్ మెంబర్‌గా, ఐడియల్ జూనియర్, డిగ్రీ కళాశాల, ఐడియల్ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్‌కు ఫౌండర్ సెక్రటరీగా, ఐడియల్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్‌కు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. కాకినాడలోని ఎయు పీజీ సెంటర్‌కు ఫౌండర్ మెంబర్‌గా, ఎపి స్టేట్ ప్రయివేటు కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా, వేణుగోపాల సంస్కృత ప్రచార సభ సెక్రటరీగా, తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంఘం సెక్రటరీగా, గిరిజన ప్రాంతంలోని 'స్పందన' స్వచ్ఛంద సేవా సంస్థ ప్రెసిడెంట్‌గా, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా, రాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘం వైస్ ప్రెసిడెంట్‌గా, ఆంధ్ర ప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ సభ్యురాలిగా, జనవిజ్ఞాన వేదిక స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలిగా, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య సభ్యురాలిగా, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ సాధన సమితి వైస్ ప్రెసిడెంట్‌గా, జిల్లా అక్షరాస్యత సమితి 'అక్షర గోదావరి' సభ్యురాలిగా, జిల్లా విద్యాకమిటీ, జిల్లా టీబీ నియంత్రణ కమిటీ, జిల్లా అధికార భాషా సంఘం సభ్యురాలిగా ఎలా ఎన్నో పదవులను ఆమె చేపట్టారు. 2005లో ఆమెకు మదర్ ఇండియా జాతీయ అవార్డు దక్కింది. హైదరాబాద్‌లో తుమ్మల వెంకట్రామయ్య సాహితీ సత్కారం, 2011లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తిపురస్కారం, 2012లో హైదరాబాద్‌కు చెందిన షీ ఫౌండేషన్ వారి ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్, ఉమెన్ పురస్కారం అందజేశారు. 2014లో ఐ.పోలవరంలోని పుల్లెల తాతయ్య మెమోరియల్ అసోసియేషన్ వారు ఇంటిగ్రల్ హ్యూమనిస్ట్ అవార్డును ఆమెకు అందజేశారు.

రచయితగా...

రచయితగానూ చిరంజీవినీకుమారి రాణించారు. అనేక పుస్తకాలను రచించారు. 3-బుక్స్ ఆఫ్ తెలుగు పొయిట్రీ, బుక్ ఆఫ్ పోయమ్స్ ఆఫ్ 32 ఉమెన్ రైటర్స్ ఆఫ్ సోవియట్ ల్యాండ్, లేత మందారాలు.. రక్త సిందూరాలు, ఎ బుక్ ఆఫ్ స్టోరీస్ ట్రాన్స్‌లేటెడ్ ఫ్రమ్ ఆర్మీనియన్ రైటర్స్ ఎస్పె షల్లీ తుమాన్యాన్..'ఆర్మీనియా కథలు- గాథలు, తూర్పుగోదావరి జిల్లా చరిత్ర- సంస్కృతి, గోదావరి కథలు-అలలు(తూర్పుగోదావరి జిల్లా కథల సంకలనం), ఎ రైటర్ ఆఫ్ అబౌట్ 80 ఎస్సేస్ ఇన్ ఏరియా ఆఫ్ లిటరేచర్, సోషల్ అండ్ ఉమెన్ ఏస్పెక్ట్స్, అబౌట్ 20 రేడియో టాక్స్ (మంచి వక్త, విమర్శకురాలు) వంటివి ఆమె రచనల్లో ఉన్నాయి.

అందరికీ దారి దీపం

అవును. చిరంజీవినీ కుమారి మనందరికీ దారి దీపం. ఆమె విద్వత్తు ఎంత గొప్పదో కార్యదీక్ష అంత గొప్పది. ఆమె గొప్ప ఆర్గనైజర్ కూడా తొలి రోజుల్లో జెవివి సమత విభాగానికామె అందించిన స్ఫూర్తి దాయకనాయకత్వం మరిచి పోలేనిది. విద్యార్థి దశలో ఆమె ఎంత డైనమిక్‌గా వుండేవారో వకుళాభరణం రామకృష్ణ తన జీవిత చరిత్రలో గొప్పగా రాశారు. జీవితాంతం ఆమె ఆ పోరాటమ పటిమను ఏ మాత్రం సడలకుండా నిలబెట్టుకొన్నారు. సోవియట్ సాహిత్యం తెలుగులోకి రావడంలో కూడా ఆమె తన భర్తతో కలిసి చేసిన కృషి ఎంతో విలువైనది. ఇక కళాశాల నడపడంలో ఆమె చొరవ, నాయకత్వం సరేసరి. ముఖ్యంగా ఆడపిల్లల పట్ల ఆమె అపారమైనవమైన అభిమానం మనందరికీ ఆదర్శం. చదువుకున్న ఆధునిక మహిళ చరిత్రను శాసిస్తుందని ఆమె గాఢంగా నమ్మి కళాశాలను నడిపారు. కాకినాడలో ఆమె ప్రమేయం లేని అభ్యుదయ సాహిత్య కార్యక్రమాల్ని ఊహించ లేము. ఇక వామపక్ష భావజాలం, రాజకీయాలు లేని చిరంజీవినీ కుమారి జీవిత ప్రస్థానం కూడా ఊహకందనిది. ఇటీవలే ఆమెను ఐడియల్ కళాశాలలో కలిశాను. ఆమె చురుకుతనానికి ఆశ్చర్యపోయాను. "మా కాలేజీ అమ్మాయిలతో ఒకరోజు ముఖాముఖి మాట్లాడండి" అని అడిగారు. అలాగే అన్నాను. హటాత్తుగా ఈ వార్త వచ్చింది. చివరి దాకా పనిలోనే సాగిన సార్థక పరిపూర్ణ జీవితం,అనాయాస మరణం. ఇంతకన్నా మనిషికి ఏం కావాలి? మనతో కలిసి జనవిజ్ఞానవేదికలో ఇలాంటి వారంతా నడిచారు. మనల్ని నడిపించారు. ఎంత గొప్ప సంస్థ మనది!ఎంత గొప్ప అవకాశం మనది!

- విఠపు బాలసుబ్రమణ్యం, మాజీ ఎంఎల్‌సి

చిరంజీవినీ కుమారితో మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం(ఫైల్)

చరిత్ర సృష్టించిన చిరంజీవినీకుమారి

1994 జూన్‌లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులు 10 రోజులపాటు విద్యుత్ నగర్ ఐడియల్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. నేను వాలంటీర్‌గా హాజరయ్యాను. క్లాసుల జయప్రదం కోసం ఏర్పడిన ఆహ్వాన సంఘంలో డాక్టర్ పి.చిరంజీవినీ కుమారి తోడ్పాటు ఎనలేనిది. ఆ క్లాసుల్లో సీతారాం ఏచూరి నాటి అంతర్జాతీయ, జాతీయ పరిణామాలు బోధించారు. 2024 సెప్టెంబర్ 12న సీతారాం ఏచూరి మరణించిన సమయంలో నివాళులు అర్పిస్తూ ఆ క్లాసు విషయాలను మననం చేసుకున్న అద్భుతమైన జ్ఞాపకశక్తి మన చిరంజీవినీ కుమారి సొంతం.

1998లో నేను ఎస్ఎఫ్ఐ క్రియాశీల కార్యకర్తగా బాధ్యత తీసుకున్నది మొదలు ఆమె తుదిశ్వాస విడిచే వరకూ నిరంతరం ఆమెతో ఆత్మీయ ఎంతో అనుబంధం. అన్నింటికీ మించి సమసమాజ స్థాపన అనే ఆశయబంధం స్ఫూర్తిదాయకం.

వివిధ సందర్భాల్లో అనేక చారిత్రక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక పరిణామాలపై కాకినాడ సెంట్రల్ లైబ్రరీలో ప్రొఫెసర్ వకుళాభరణం రామకృష్ణ, ప్రొఫెసర్ హరగోపాల్ వంటి మేధావులను రప్పించి ఆమె ప్రసంగాలు చేయించేవారు. ఐడియల్ కళాశాలల్లో వివిధ సబ్జెక్టుల విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులు, సెమినార్లలో పిడిఎఫ్ ఎంఎల్‌సిలు కెఎస్.లక్ష్మణరావు, ఇళ్ల వెంకటేశ్వర రావు సహా ఎందరో సబ్జెక్టు నిపుణులతో చేయించిన ప్రసంగాలు మరువలేనివి.

జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో రాష్ట్రస్థాయి కవులు, రచయితల మహాసభల నిర్వహణ, ఆ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా చరిత్ర సంస్కృతి అనే అద్భుతమైన గ్రంథ ముద్రణ, చిరంజీవిని కుమారి భర్త పిఎస్ శర్మ రచించిన చారిత్రాత్మక గ్రంథం భారత స్వాతంత్ర్య సమరాంగణంలో గోదావరి తీర పున్ణముద్రణ ఆవిష్కరించారు. భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలు కాకినాడలో నిర్వహించి వందేళ్లు అయిన సందర్భంగా 2023 డిసెంబర్‌లో సూర్య కళామందిరంలో నిర్వహించిన ఉత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహణ చారిత్రాత్మకం. ఆమె ఆలోచన, ప్రణాళిక, కార్యాచరణ, నిర్వహణ, చిరస్మరణీయం. ఐడియల్ కళాశాల 50 వసంతాలు నిండిన స్వర్ణోత్సవాల్లో పాల్గొన్న వారికి ఒక మధురమైన అనుభూతి. కాకినాడ ఐడియల్ కళాశాలలో చదివిన అనేకమంది ఇక్కడే లెక్చరర్స్‌గా పని చేసారు, చేస్తున్నారు. ఇదీ ఆమె మరో ప్రత్యేకత.

నేను జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శిగా ఉన్న కాలంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రాంతంలో జరిగే జిల్లా మహాసభల ప్రారంభానికి తప్పనిసరిగా ఆమె పాల్గొనేవారు. జన విజ్ఞాన వేదిక ప్రారంభంలో జిల్లా అధ్యక్షులుగా పని చేసారు. మరణించే నాటికి జిల్లా గౌరవాధ్యక్షులుగా ఉన్నారు. కాకినాడలో 2000లో యుటిఎఫ్ రజతోత్సవాలకు, 2025లో స్వర్ణోత్సవ మహాసభలకు ఎంతో తోడ్పాటు అందించారు. ఐద్వా మహిళా సంఘం కార్యక్రమాలకు అండగా నిలిచారు. అభ్యుదయ ప్రజా సంఘాల సభలు, సమావేశాల్లో ఆమె పాత్ర తప్పనిసరి. 2024 జనవరిలో అంగన్‌వాడీ ఉద్యమ శిబిరం వద్దకు స్వయంగా హాజరై సంఘీభావం తెలిపారు. కాకినాడ నగరాభివృద్ధికి చేపట్టిన ప్రతి కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

ఇంద్రపాలెం ఎదురుగా ఐడియల్ కళాశాల ఉండడం, సిహెచ్.సూర్యారావు, అనుసూరి తిరుపతిరావు వంటి నాన్ టీచింగ్ స్టాఫ్ వల్ల అనేకమందికి మా గ్రామంలో కళాశాల విద్య దక్కింది. ఐడియల్ కళాశాల క్రీడలకు ఇచ్చిన ప్రాధాన్యత వల్ల అనేకమంది స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగులయ్యారు. నేను సర్పంచ్ ఎన్నికల్లో గెలవడం వెనుక ఆమె పాత్ర ఉంది. గ్రామస్తులు నిర్వహించిన అభినందన సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

తొమ్మిది పదుల వయసులో కూడా ఆమె అనేక చారిత్రక విషయాలు ప్రస్తావించేవారు. నేను ఇంటికి వెళ్ళిన సందర్భాల్లో ఎక్కువ సార్లు ఆమె చదువుతూ ఉండడమే గమనించాను. చాలా కాలం విరామం తరువాత గత సంవత్సరం ప్రజాశక్తి దినపత్రిక చందా చెల్లించారు. అప్పుడప్పుడూ నాకు ఫోన్ చేసి ఈరోజు ప్రజాశక్తి దినపత్రికలో ఆర్టికల్ చదివావా, సండే స్పెషల్ బావుంది చూసావా అని అడిగేవారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ ఘట్టాలు వివరించే నవ సమాజం కోసం పుస్తకాన్ని సిపిఎం జిల్లా నేత దువ్వా శేషబాబ్జి రచించారు. 2025 మార్చి 9న అన్నదాన సమాజంలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ కమ్యూనిస్టు నేత డాక్టర్ చెలికాని స్టాలిన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సహా పలువురు వామపక్ష పార్టీల నాయకులు హాజరైన ఈ కార్యక్రమంలో చిరంజీవినీ కుమారి చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి కళాకారుల పాటలు, డప్పు వాయిద్యం, కళారూపాల ప్రదర్శనలు అంటే ఆమెకు అమితమైన అభిమానం. దేశభక్తి, అభ్యుయ పాట లేకుండా ఆమె నిర్వహించిన కార్యక్రమం లేదంటే అతిశయోక్తి కాదు. ఆర్థిక, సామాజిక అసమానతలతో కూడిన భారత సమాజంలో రుగ్మతలను విమర్శించడానికే పరిమితం కాకుండా ప్రతి విషయంలో ఆమె ప్రత్యామ్నాయం చూపించారు. 'ఆధునిక మహిళ చరిత్రను తిరగరాస్తుంది' అన్న గురజాడ సూక్తిని సాకారం చేయడమే కాక చరిత్ర సృష్టించిన చిరంజీవి మన చిరంజీవినీకుమారి.

జోహార్ డాక్టర్ పి.చిరంజీవినీ కుమారి.. జోహార్ జోహార్..

- పలివెల వీరబాబు,
సిపిఎం కాకినాడ సిటీ కన్వీనర్,
మాజీ సర్పంచ్, ఇంద్రపాలెం

చిత్రాల్లో... చిరంజీవినీ...

భర్త పాలెపు సత్యనారాయణశర్మతో...

1958లో బొజ్జా తారకంతో కలిసి ఆదర్శ వివాహం చేస్తూ...

1976లో 'అతడు - ఆమె'ను ఆవిష్కరిస్తూ...

1970లో రష్యా పర్యటనలో....

మాస్కోలో మాట్లాడుతూ...

సినీగేయ రచయిత సిరివెన్నెలతో ....

పుస్తకాలను పరిశీలిస్తూ...

కుటుంబ సభ్యులతో....

పూర్వవిద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ....

ఒలింపిక్ రన్‌ను ప్రారంభిస్తూ....

సంక్రాంతి సంబరాల్లో....

కాలేజీతోనే అనుబంధం ఎక్కువ

చిరంజీవినీ కుమారి కుమారుడు పిఎస్ఎస్ కిరణ్, కోడలు రాధిక

అమ్మకు కాలేజీతోనే అనుబంధం ఎక్కువ అని చెబుతు న్నారు చిరంజీవినీ కుమారి కుమా రుడు కిరణ్,కోడలు రాధిక. ఆమె కోసం కిరణ్ పలు విషయాలను ప్రజాశక్తితో పంచుకున్నారు. చిరంజీవినీకుమారి కోసం వారి మాటల్లో..

ఇంట్లో మమ్మల్ని ఎలాగైతే చూసేదో కాలేజీ విద్యార్థులనూ అమ్మ అలాగే చూసేది. నిరతంరం విద్యార్థుల కోసమే ఆలోచించేది. అలాగే సమాజంలో ఉన్న ప్రతి వర్గంతోనూ ఆమె అనుబంధం కొనసాగించేది. కళలు, సాహిత్యం, రచనల ద్వారా అద్భుత భావాలు కలిగి ఉండేవారు. వామపక్ష భావాలు కలిగిన వారితో ఎక్కువగా సన్నిహితంగా ఉండేవారు. సమాజ సేవలోనూ ముందుండేవారు. కుమారునిగా ఆమెలో అన్ని కోణాలను నేను చూశాను. సమాజం పట్ల ఉన్న ప్రేమను దగ్గరుండి వీక్షించాను. పేద, సామాన్య వర్గాలకు సైతం ఉన్నత చదువులు అందాలనే ఉద్దేశంతో పని చేసేవారు. కళాశాల ద్వారా వేల మందికి చదువును అందించారు. విద్యకు దూరంగా ఉండే గిరిజనలను విద్యావంతులను చేశారు. దీని కోసం ఒక స్వచ్ఛంద సంస్థ ద్వారా గిరిజనుల చదువుకు చేయూతనిచ్చారు. భూపతిపాలెం గురుకుల పాఠశాలలో ఉండే ఒక గురువు ద్వారా అక్కడ పిల్లలను కాకినాడలోని ఐడియల్ కళాశాలకు రప్పించి చదివించారు. వారందరూ నేడు చాలా ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారు. అమ్మకు అత్యంత ఇష్టమైనది కేవలం విద్య మాత్రమే.

జన విజ్ఞాన వేదిక వంటి సంస్థల ద్వారా సమాజంలో ఏర్పడిన అశాస్త్రీయభావాలను తొలగించేందుకు కృషి చేశారు. శాస్త్రీయమైన ఆలోచనలు ద్వారా సమాజం బాగుపడుతుందని నిత్యం ఆలోచించేవారు. అందుకే జన విజ్ఞాన వేదికకు అనేక రూపాల్లో సహకారం అందించేవారు. ఆ వేదిక కార్యక్రమాలను ముందుండి నడిపించేవారు. ఈ జిల్లాలో అనేక కార్యక్రమాలను చేపట్టారు.

తన తండ్రి ద్వారా విపరీతమైన అభ్యుదయ భావాలను నేర్చుకున్నారు. అన్నింటిలోనూ భాగస్వామ్యం

అయ్యారు. తీవ్రంగా ఆలోచించే రచయితలతో పాటు మధురంగా ఆలోచించే రచయితలతోనూ ఆమె సంబంధాలు కొనసాగించారు. కృష్ణశాస్త్రి వంటి మహా వ్యక్తులతో సాన్నిహిత్యం కొనసాగించారు. అమ్మ వెంట శ్రీశ్రీ, దాశరథి వంటి మహానుభావుల ఇళ్లకు నా చిన్నతనంలోనే వెళ్లగలిగాను. అనేక భావాలను అమ్మ ఆకలింపు చేసుకునేది. దీనికి నాన్నగారి ప్రోత్సాహం ఎంతో ఉండేది. నిత్యం ప్రజల్లో ఉండే అమ్మకు వేలాదిమంది అభిమానులు ఉన్నారు.

సోమ సుందర్, బాపన్న దొర,కొప్పన నాయనా మా ఇంటికి వచ్చి కవితా పఠనం చేసేవారు. సీతారామశాస్త్రి తరచూ ఇంటికి వచ్చేవారు. 1969లో నేను జన్మించాను. నాకు నెలల వయస్సు ఉండగా 1970లో పిన్ని దగ్గర ఉంచి, ఆమె రష్యా వెళ్లారు. అక్కడ పుస్త కాలను అనువాదం చేసి ఇక్కడ అందించేవారు. చిన్నారులకు రష్యన్ పోయెమ్స్‌ను అనువదించి చెప్పేవారు. పెద్దపెద్ద వాళ్లు కాకినాడకు వచ్చినప్పుడు తెలుగులోకి అనువాదం అమ్మే చెప్పేది. అన్ని రంగాల్లోనూ ఆమె సంపాదించిన ప్రావీణ్యాన్ని నేను దగ్గరుండి చూశాను. కోడళ్లను ఎప్పుడూ కూతుర్లు గానే భావించింది. అందరికీ తన కూతుర్లు అనే పరిచయం చేసేవారు. అమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే.

డాక్టర్ పి.చిరంజీవినీకుమారి భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు, అంజలి ఘటిస్తున్న శ్రామిక మహిళా సంఘం నాయకురాలు జి.బేబిరాణి తదితరులు

విద్య, సామాజిక సేవలో చిరంజీవిని

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ప్రముఖ విద్యావేత్త, రచయిత్రి, సామాజిక సేవకురాలు, ప్రాచీన, ఆధునిక సాహిత్య వారధి డాక్టర్ పి.చిరంజీవినికుమారి ఆకస్మిక మరణం కేవలం కాకినాడ పట్టణానికే కాక అనేకమంది అభ్యుదయ కాముకులకు తీరనిలోటు.

జీవితం షడ్రుచుల సమ్మేళనంగా ఎలా జీవించవచ్చునో చిరంజీవినీకుమారి ప్రజలకు చూపించారు. సంప్రదాయాల్లో ఉండే లోటుపాట్లను వేలెత్తి చూపుతూన్నా, సంప్రదాయవాదులు ఆమెను నిరసించిందీ లేదు. దూరంపెట్టిందీ లేదు. సంప్రదాయపు కట్టు, బొట్టుకు ప్రతీక ఆమె. వేణుగోపాల సంస్కృత ప్రచార సభ అధ్యక్షురాలిగా శ్రీరామ నవమి, గణపతి నవరాత్రులను సంప్రదాయ పద్ధతిలో నిర్వహించడం. కవి సమ్మేళనాలు, సాహిత్య గోష్టులు పంచాంగ శ్రవణాలు, పండిత సత్కారాలు చేయడంలోనూ, చేయించడంలోనూ ఎప్పుడూ వెనుకడుగు వేయలేదు ఆమె. అలాగని ఆధునిక సాహిత్య రీతులని, పోకడలని అశ్వాదించడమూ ఆపలేదు.

శ్రీశ్రీ సప్తతి వేడుకలను చరిత్రలో నిలిచిపోయే విధంగా కాకినాడలో నిర్వహించిన సమర్ధ కార్యదక్షురాలు చిరంజీవినీకుమారి. కోనసీమలో ఒక మధ్యతరగతి సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి పెరిగినా ఆధునిక సాహిత్యానికి చుక్కానిగా ఎదగడం సామాన్య విషయం కాదు. ఎన్ని అడ్డంకులు, ఎన్ని పోరాటాలు స్త్రీకి సంప్రదాయకంగా విధించే సంకెళ్లను చేధించింది. ***'నేను నా అభిప్రాయాన్ని, నా ఆస్థిత్వాన్ని,నా వ్యక్తిత్వాన్ని నిర్మించుకుంటున్నాను, నినదిస్తున్నాను, అంటే నీతో విభేదించడం కాదు. నీలో ఉన్న మంచిని గౌరవిస్తూనే సంప్రదాయపు సంకెళ్ల మాటున ఉన్న నీలోని డొల్లతనాన్ని నీతోపాటు అందరికీ తెలియజేస్తున్నాను. ధిక్కరిస్తున్నాను'*** అని గుండెల నిండా ధైర్యంతో నిలబడటం ఒక్క చిరంజీవినీ కుమారికే చెల్లింది.

రంగరాయ వైద్య కళాశాలలో, పిఆర్.కళాశాలలో ఆంగ్ల అధ్యాపకురాలిగా ఉంటూనే విద్యావ్యాప్తి ఇంకా విస్తృతంగా జరగాలని ఆలోచించారు. పరిమిత సంఖ్యలో ఉన్న కళాశాల సీట్లు ఇంకా పెరగాలన్న ముందు చూపుతో ఐడియల్ విద్యా సంస్థల ఏర్పాటు చేయించడం ఆమె ముందుచూపుకు నిదర్శనం.

స్వాతంత్రోద్యమ కాలంలోను, స్వాతంత్ర్యానంతరం జరిగిన అనేక కమ్యూనిస్ట్ ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్న అనుభవం ఆవిడది. ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు పిఎస్.శర్మ సహధర్మచారిణిగా, ఆయనకు వెన్నుదన్నుగా నిలిచి తూర్పుగోదావరి జిల్లా స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర రాయడంలో వారికి ఎంతో తోడ్పాటును అందించిన ధన్యజీవి చిరంజీవిని కుమారి.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకి సంబంధించిన ఏ సాంస్కృతిక ఉద్యమమైనా చిరంజీవినీకుమారి ప్రమేయం లేకుండా ఇంతవరకూ జరగలేదు. విస్తృత స్థాయిలో తూర్పుగోదావరి జిల్లా రచయితల సభలను అనేకసార్లు దీక్షా దక్షతలతో నిర్వహించిన కార్యశీలి చిరంజీవినికుమారి. దేశవ్యాప్తంగా ఉన్న లబ్ధప్రతిష్టులైన కవులను, రచయితలను ఆయా సభలకు రప్పించి సోదాహరణ ప్రసంగాలు ఇప్పించి సముచిత రీతిని సత్కరించి పంపిన సత్చరిత్ర చిరంజీవిని కుమారిది.

సామజిక సాంస్కృతిక సంబంధాలు, కళాశాల నిర్వహణ, రాజకీయ సమ్మేళనాలు, సంసార నిర్వహణ అన్నీ ఎలా సమన్వయ పరచుకుంటూ నిర్వహించవచ్చునో ఒక పెద్ద మానేజ్మెంట్ పాఠం చిరంజీవినికుమారి జీవిత పుస్తకం. కాలేజీ విద్యార్థుల దగ్గరనుండి, ఉపాధ్యాయవర్గంలో అందరూ వీరిని "అమ్మ" అనే పిలుస్తారు. రాజకీయాల్లో కాకలుతీరిన మంత్రులు, ఎంఎల్ఎలు కూడా అమ్మా అని ఆమెకు మోకరిల్లుతారు. ఆధునికతను పూర్తిగా నిరసించే సంప్రదాయ వాదులూ, చాందసవాదులు కూడా ఆమెకి జేజేలు పలుకుతారు. ఆధునికతను భుజానికెత్తుకుని తిరిగేవాళ్లు 'అమ్మా మీరేంచెబితే అలా'నే అంటారు. ఇంతగా అన్ని రంగాల్లో, వర్గాల్లో కులమతాలకతీతంగా అందరినీ ప్రభావితం చేయగలిగిన వ్యక్తులు చాలా అరుదు. అటువంటి అపురూప వజ్రం మా చిరంజీవిని కుమారి. ***స్వాతంత్ర్యదేశంలో చావు కుడా పెళ్ళిలాంటిదే బ్రదరూ*** అన్నాడో మహాకవి. ఆయన ఏ ఉద్దేశ్యంతో అన్నారో కానీ చిరంజీవినీకుమారి మహాభినిష్క్రమణం ఉత్సవంలా సాగింది. ఊపిరి ఆగేటంతటి వరకూ ఊపిరి సలపనంతగా పనిచేస్తూనే ఉన్నారు చిరంజీవిని కుమారి. ఎటువంటి అధికార పదవీ, రాజకీయ నాయకత్వం లేకపోయినా ప్రభుత్వ లాంచనాలు, పటాటోపాలను మించి కాకినాడ ప్రజలందరి సౌహర్ధ అంజలిలతో చిరంజీవినీకుమారి అంతిమ యాత్ర సాగింది. అందరి గుండెల్లో తనకంటూ ఒక స్థానాన్ని నిలుపుకున్న ధన్యజీవి చిరంజీవిని కుమారి.

- వక్కలంక రామకృష్ణ



చిరంజీవినీకుమారి మరణం బాధాకరం

డాక్టర్ చిరంజీవినీకుమారి మరణం చాలా బాధాకరం. ఆమె వినయపూర్వకమన, ఎంతో మర్యాద గల వ్యక్తి. మహిళల హక్కుల కోసం చివరి వరకూ ధృడంగా నిలబడ్డారు. ఆమె మరణం మహిళల ఉద్యమానికి తీరని లోటు. ఐద్వా సంఘానికి కూడా ఆమె అండగా నిలిచారు. పేదలకు, సామాన్యులకు అందరికీ విద్య అందాలని ఆకాంక్షించారు. ఆ దిశగా అడుగులు వేసి సఫలీకృతులయ్యారు. ఆమె కుటుంబానికి వ్యక్తిగతంగా, ఐద్వా పరంగా సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను.

- మరియం ధావలే, ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి

1968 నుంచి చిరంజీవినీకుమారితో పరిచయం

డాక్టర్ చిరంజీవినీకుమారి నాకు 1968 నుంచి పరిచయం. ఇక్కడ మెడికల్ కాలేజీలో లేడీస్ హాస్టల్ వార్డెన్‌గా, ఇంగ్లీషు టీచరుగా పనిచేస్తున్నప్పుడు నేను ఆమె ఇంటికి వెళ్లేదాన్ని. ఆ తర్వాత ఆమెతో సిఐడిఒడబ్ల్యు, ఎఐడబ్ల్యూసిల ద్వారా బాగా పరిచయం పెరిగింది. ఎఐడబ్ల్యూసి కాకినాడ శాఖకి అధ్యక్షురాలు ఆమె. నేను కార్యదర్శిని. మా కమిటీ ఏదైనా కార్యక్రమం చేయాలంటే ఆమెతోనే మాట్లాడి చేసేవాళ్లం. ఆమెతో పరిచయస్తులెవరైనా క్రమశిక్షణ, సమయపాలన కచ్చితంగా పాటించాల్సిందే. సమస్య పరిష్కారం కాకపోతే ఆమె మందలింపు ఎంత కఠినంగా ఉండేదో... ఆమె మనస్సు కూడా అంతే మృదువుగా ఉండేది. ఆమె చనిపోయే మూడు రోజులు ముందు మాతో అరగంట పాటు గడిపారు అదే మాకు చివరి జ్ఞాపకం.

- నూకల భానుమతి, అఖిల భారత మహిళా సమాఖ్య, సెక్రటరీ, కాకినాడ శాఖ

డాక్టర్ పి.చిరంజీవినీ కుమారికి నివాళులర్పిస్తున్న అఖిల భారత మహిళా సమాఖ్య సభ్యులు

అభ్యుదయవాది చిరంజీవినీకుమారి

విద్యావంతుల కుటుంబంలో పుట్టి విద్యావేత్తగా, సామాజిక కార్యకర్తగా, రచయితగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా డాక్టర్ పి.చిరంజీవికుమారి ఎదిగారు. భాష, సాహిత్యం, చరిత్ర, సాంస్కతిక రంగాల్లో మహిళా సాధికారిత కోసం, ప్రజాసైన్స్, గ్రంథాలయ ఉద్యమాల ద్వారా సమాజ వికాసం కోసం ఆమె కృషి చేశారు.

పులుగుర్త బృందావనం, బాలా త్రిపుర సుందరికి ఆరుగురు ఆడపిల్లలు, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. అందరికన్నా చిరంజీవిని కుమారి పెద్దది. తండ్రి కాకినాడ పిఆర్ ప్రభుత్వ కళాశాలలో మ్యాథ్స్ టీచర్‌గా పని చేసేవారు. చిరంజీవినీకుమారి రామచంద్రా పురంలో అమ్మమ్మ ఇంటి వద్ద 1932 మార్చి 31న జన్మించారు. ఆమె చదువంతా కాకినాడలోనే జరిగింది. ప్రాథమిక విద్య తర్వాత ఫస్ట్ ఫారం నుంచి స్కూల్ ఫైనల్, తర్వాత కాలేజీ అంతా పిఠాపురం రాజా హైస్కూల్, కాలేజీలోనే సాగింది. 1952లో పిఠాపురం రాజా ప్రభుత్వ కాలేజీగా మారింది. ఈ కాలేజీలోనే ఆమె బిఎ పట్టా తీసుకున్నారు. బిఎ తెలుగులో గోల్డ్ మెడల్ వచ్చింది. తర్వాత ఆంధ్ర యూనివర్సిటీ నుంచి 1958లో ఎంఎ (ఇంగ్లీష్ లిటరేచర్) చేశారు. గణితం ఇంగ్లీషుల్లో ఎంఎ ఫిలాసఫీ చేశారు. 1969లో పిహెచ్‌డి లభించింది. 'సోషల్ ఎతికల్ వాల్యూస్ ఇన్ వాల్మీకి రామాయణ' అనే అంశంపై చేసిన పరిశోధనకు పాట్నా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది.

ఉద్యమాలు, వివాహం

నానమ్మ ప్రభావం వల్ల అప్పటి సామాజిక పరిస్థితుల వల్ల చదువు కుంటున్నప్పుడే చిరంజీవిని కుమారి విద్యార్థి ఉద్యమాల్లో పాల్గొన్నారు. స్టూడెంట్ కాంగ్రెసులో చురుకుగా పాల్గొన్నారు. అప్పుడు కమ్యూనిస్టు పార్టీ అనుబంధంగా ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ ఉండేది అందులో పిఎస్.శర్మ చురుకుగా పాల్గొనేవారు. ఆ విధంగా ఆయనతో ఆమెకు పరిచయం ఏర్పడింది. అప్పట్లో పరకాల పట్టాభిరామారావు (ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, సీనియర్ జర్నలిస్టు, కమ్యూనిస్టు నాయకులు) శర్మగారి చొరవ తీసుకొని నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను ఆహ్వానించి కాకినాడలో పెద్ద సభ పెట్టారు. అదో గొప్ప అనుభూతి. సిద్ధాంత పరంగా కొద్ది తేడాలున్నా అలా విద్యార్థి ఉద్యమాల్లో శర్మ గారితో జరిగిన పరిచయం అనంతరం కాలంలో ఒకరినొకర ఇష్టపడ్డారు. శర్మ గారితో చిరంజీవిని కుమారి అప్పుడే ప్రేమలో పడ్డారు. కొన్ని ఒడిదుడుకులు నడుమ చివరకు పెద్దల అంగీకారంతో 1953లో వివాహం చేసుకున్నారు.

ఆంగ్ల అధ్యాపకురాలిగా...

ఎంఎ పట్టా పొందాక రంగరాయ మెడికల్ కాలేజీలో ఇంగ్లీష్ లెక్చరర్‌గా చిరంజీవిని కుమారి ఉద్యోగంలో చేరారు. తర్వాత రంగరాయా నుంచి మహిళా కాలేజీకి లెక్చరర్‌గా వెళ్లారు. కానీ డాక్టరేట్ పట్టా పొందాక మళ్లీ రంగరాయ మెడికల్ కాలేజీ లెక్చరర్‌గా వచ్చారు. లేడీస్ హాస్టల్ వార్డెన్‌గా 8 సంవత్సరాలు పనిచేశారు. 1977-79లో రంగరాయ మెడికల్ కాలేజీని ప్రభుత్వం తీసుకుంది. దాంతో డిప్యూటేషన్‌పై ఐడియాల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా వెళ్లారు. ఉమెన్ ఎడ్యుకేషన్ సొసైటీని స్థాపించి వ్యవస్థాపక కార్యదర్శిగా పని చేశారు. దాని ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నవరం సత్యవతీ దేవి కాలేజీలో మూడేళ్ల ఇంగ్లీషు అధ్యాపకురాలిగా పనిచేశారు. ఆ మహిళా కాలేజీకి తొలి సెక్రటరీగా పని చేశారు. అదే కాలంలో చిల్డ్రన్స్ ఐడియల్ స్కూల్ స్థాపనతో కూడా ప్రమేయం ఏర్పడింది. 1970లో ఐడియల్ జూనియర్ కాలేజీని స్థాపించారు. అదే ఒరవడిలో 1974లో డిగ్రీ కాలేజీని ప్రారంభించారు. 1980 ప్రాంతంలో వీటికి ప్రభుత్వ ఎయిడెడ్‌ను కూడా సాధించారు. కల్నల్ డిఎస్ రాజు ఆనాడు రంగరాయ మెడికల్ కాలేజీకి తొలి ప్రెసిడెంట్‌గా ఉండేవారు. అనంతరం కాలంలో ఆయన జవహర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. దానికి తోడు భారతదేశంలో స్వతంత్రం రావడంతో స్వాతంత్ర దేశ పునర్నిర్మాణంలో భాగంగా నెహ్రూ దగ్గర్నుంచి రాష్ట్ర నాయకులు దాకా విద్యా, వైద్య రంగాలలో అభివద్ధి సాధించడానికి చాలా ప్రయత్నాలు జరుగు తుండేవి. ఈ నేపథ్యంలోనే ఆమె అనేక విద్యాసంస్థల్ని, మహిళాభ్యుదయ సంఘాలను స్థాపించడానికి అవకాశం కలిగింది. ఐడియల్ విద్యాసంస్థలకు సెక్రెటరీ కరస్పాండెంట్ గానే కాకుండా పీజీ కోర్సులకు డైరెక్టర్గా కూడా పనిచేశారు. 23 సంవత్సరాలు ప్రిన్సిపల్‌గా పనిచేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్ ఎయిడ్ సంపాదించుకోవడమే కాకుండా అటానామస్ కాలేజీగా గుర్తింపు కూడా తెచ్చుకోగలిగారు. ఈ కాలేజీ నిర్వహణలో కేవలం విద్యకు మాత్రమే పరిమితం కాక అభ్యుదయ ఇతర ప్రయోజనకర కార్యక్రమాలు కూడా ఈ కాలేజీ తరఫున నిర్వహించారు. దీనిలో భాగంగానే 1980లో ఆల్ ఇండియా పీస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఇదే కళాశాలలో మహాకవి శ్రీశ్రీ సప్తపతి ఉత్సవాలు కూడా జరిపారు. ఈ ఉత్సవాలకు వెళ్ళవద్దని విప్లవ రచయితల సంఘం (విరసం) వారు శ్రీశ్రీని అడ్డుకున్నారు. కానీ ఆయన ఈ ఉత్సవాలకు హాజరయ్యారు.

గురజాడ జయంతి ఉత్సవంలో మాట్లాడుతున్న చిరంజీవినీకుమారి

సోవియట్ యూనియన్ పర్యటన

ఇస్కస్ తరపున భారతదేశ నుంచి 1970లో సోవియట్ యూనియన్ వెళ్లే అవ కాశం వచ్చింది. మనదేశంలోని ఐదు రాష్ట్రాల నుంచి 72 మంది సభ్యులు బృందం సోవియట్‌లో పర్యటించింది. ఈ బృందానికి చిరంజీవినికుమారి లీడర్ గా వ్యవహరించారు. ఈ పర్యటన 20 రోజులు పాటు జరిగింది. సోవియట్‌లో ఐదు రాష్ట్రాలను చూశారు. మాస్కో, లెనిన్ గ్రాడ్, ఆర్మీనియా తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఆర్మీనియాలో మాన్యా అనే రచయితతో అక్కడ పరిచయం ఏర్పడింది. ఆయన కథల పుస్తకాన్ని ఇండియాకి వచ్చిన తర్వాత 'ఆర్మేనియా కథలు' పేరిట అనువదించారు. సోవియట్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత 32 మంది సోవియట్ కవయిత్రిల 'టెండర్ మ్యూజ్' అనే సంపుటిని సేకరించి అందులోని కవితలను అనువదించి సొంతంగా 'లేత మందారాలు రక్తసింధూరాలు' పేరిట ప్రచురించారు.

'అరసం' లో క్రియాశీలక పాత్ర

అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఆవిర్భావ నుంచి ఆమె క్రియాశీల కంగా పాల్గొన్నారు. గుజ్జలయల్ల మందారెడ్డి, బోదరాజు రాధాకష్ణ తొలినాళ్లలో ఆమెను అరసంవైపు తీసుకెళ్లారు. వేములపల్లి శ్రీకష్ణతో బాగా పరిచయం ఉండేది. ఆ తర్వాత ఏటుకూరి ప్రసాదు, తుమ్మల వెంకట్రామయ్య తదితరులతో సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. కొన్ని పరిణామాలు, పరిస్థితులు వలన అరసం రెండుగా చీలిపోయింది. మద్రాసు అరసం, ఆంధ్ర అరసం విడి పోయింది. దాంతో తుమ్మల వెంకట్రామయ్య, పరకాల పట్టాభి రామారావు ఆమెను పిలిచి కాకినాడలో అరసం మహాసభ పెట్టాలని కోరారు. వారి సూచన మేరకు 1972లో కాకినాడలో అరసం రాష్ట్ర మహా సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మద్రాసు అరసంలో ఉన్న చాగంటి సోమయాజులు, మహీధర రామమోహన్ రావు, ఆవంత్స సోమ సుందర్ తదితరులు కాకినాడ అరసం సభలకు వచ్చి ఇందులో కలిశారు. రాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘానికి గౌరవ అధ్యక్షురాలు, ఉపాధ్యక్షురాలుగా ఈమె పని చేశారు.

రచయితల సంఘం ఏర్పాటు

ఒకపక్క అరసం కార్యకలాపాలు తగ్గిన తర్వాత అదే బావ సారూప్యత కలిగిన వారితో కాకినాడలో తూర్పుగోదావరి జిల్లా రచయితల సంఘాన్ని ఏర్పాటు చేసి అభ్యుదయ భావజాలాన్ని ప్రచారం చేయడానికి కషి చేశారు. ఈ సంఘంలో అభ్యుదయ భావ జాలం కలిగిన వారు ఎక్కువగా ఉండేవారు. కాకినాడలో జిల్లా హిస్టరీ కాంగ్రెస్‌కు కార్యదర్శిగా పనిచేశారు. జిల్లా రచయితల సంఘానికి కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా చరిత్రపై ఒక పుస్తకం వెలువరించారు.

అనేక అవార్డులు

చిరంజీవిని కుమారి 1975లో సోవియట్ ల్యాండ్ నెహ్రూ అవార్డును అందుకున్నారు. అలాగే తుమ్మల వెంకట్రామయ్య సాహితీ సత్కారం 2014లో ఇంటిగ్రల్ హ్యూమనిస్ట్ అవార్డును అందుకున్నారు. భారత జ్ఞాన విజ్ఞాన సమితి జిల్లా శాఖ అధ్యక్షురాలుగా, ఎపి ప్రయవేటు కళాశాలల యాజమాన్య సంఘం అధ్యక్షురాలిగా, ఆంధ్రా యూనివర్సిటీ కళాశాల యాజమాన్య సంఘం అధ్యక్షురాలిగా, జిల్లా సాక్షరతా సమితి సభ్యురాలిగా, గిరిజన ప్రాంత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శిగా, ఇండియన్ సొసైటీ ఫర్ సోషల్ డైనమిక్స్ అధ్యక్షురాలుగా, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులుగా ఇలా పలు సంస్థలలో ఆమె బాధ్యతాయుతమైన పదవులు నిర్వహించారు. జిల్లా అధికార బాషా సంఘం సభ్యురాలుగా ఆమెను గతంలో ప్రభుత్వం నియమించింది. జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా పని చేశారు.

తాళపత్ర గ్రంథాలను పరిశీలిస్తూ...

ఓటు విలువలను తెలియజేస్తూ..

స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని నింపుతూ...

ఇంద్రపాలెంలో ఐడియల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల

ఐడియల్ ఇంజనీరింగ్ కళాశాల ముఖద్వారం

విద్యా వ్యాప్తిలో ఐడియల్

ఐదు దశాబ్దాలుగా ఎనలేని సేవలు
చిరంజీవినీకుమారి ఆధ్వర్యంలో అభివృద్ధి

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

పేద, సామాన్య విద్యార్థులకు ఉన్నత స్థాయి విద్యను అందిస్తూ ముందుకు సాగుతున్నాయి ఐడియల్ విద్యాసంస్థలు. ఐదు దశాబ్దాలకు పైగా కాకినాడలోని ఐడియల్ విద్యాసంస్థలు వేలాది మందికి మార్గదర్శకంగా నిలిచాయి. 54 ఏళ్లుగా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ నేడు సాంకేతిక విద్యను కూడా సామన్యులకు అందించే స్థాయికి చేరకుంది. ఈ అభివృద్ధిలో డాక్టర్ పి.చిరంజీవినీకుమారి అవిరళ కృషి ఎంతో ఉంది.

నేతాజీ సుభాష్ చంద్రబోస్, భారత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూల సన్నిహితుడైన డాక్టర్ కల్నల్ డిఎస్.రాజు, డాక్టర్ పివిఎన్.రాజు, డాక్టర్ పి.చిరంజీవినీకుమారి, డాక్టర్ ఎన్ఎస్ఆర్.శాస్త్రి విద్యావంతులుగా ఉంటూ పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ సమానంగా విద్య అందాలనే సంకల్పంతో మొదటిగా 1970లో ఐడియల్ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఐడియల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ ఎయిడెడ్ కళాశాల ఐదు దశాబ్దాలుగా విద్యారంగ అభివద్ధికి విశేష కృషి చేస్తుంది. నామమాత్రపు ఫీజులతో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడింది. డాక్టర్ పివిఎన్.రాజు పాలకవర్గ అధ్యక్షునిగా రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విద్యా విధానం ద్వారా ఈ కాలేజీని ఎడ్యుకేషన్ సొసైటీ పేరుతో ఏర్పాటు చేశారు. ప్రఖ్యాత విద్యావేత్త, తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధ రచయిత అయిన డాక్టర్ పి.చిరంజీవినీకుమారి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్‌గా వ్యవహరించారు.

1974 లో డిగ్రీ కళాశాల

అప్పటి వరకూ జూనియర్ కళాశాలగా ఉన్న ఐడియల్ కాలేజీ, 1974లో ఐడియల్ డిగ్రీ కళాశాలగా రూపాంతరం చెందింది. జూనియర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ కోర్సులు కలిగి ఉన్న ఐడియల్ కళాశాల 13 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. 16 విభాగాలు ఉన్న కళాశాలలో 132 మంది అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పని చేస్తున్నారు. వీటిలో 11 విభాగాలు ఎయిడెడ్ కేటగిరీ పరిధిలో పనిచేసేవి. జూనియర్ కాలేజీలో ప్రతీ సంవత్సరం సుమారు 450మంది, డిగ్రీలో 2,500 మంది విద్య నభ్యసిస్తున్నారు. గడచిన 54 ఏళ్లలో ఇంటర్‌లో సుమారు 22వేల మంది, డిగ్రీలో దాదాపు 50వేల మంది వరకూ ఈ విద్యాసంస్థల్లోనే చదువుకున్నారు. నేడు అనేక మంది ఉన్నత స్థాయిలో రాణిస్తున్నారు. అయితే ప్రభుత్వం ఎయిడెడ్ విద్యా సంస్థలను నిర్వీర్యం చేయడానికి 2021లో జిఒ 42, 50లను తీసుకొచ్చింది. ప్రభుత్వానికి అప్పగిస్తారా, ప్రయివేటుగా నడుపుకుంటారా అని అడగడంతో ప్రయివేటుగా నడపడానికే ఎక్కువ శాతం కళాశాలలు అంగీకారం తెలిపాయి. దాంతో ఈ కళాశాల కూడా ప్రయివేటు కళాశాలగానే మారింది. ఐడియల్ ఇంటర్, డిగ్రీ కళాశాలలతో పాటు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాలలు కూడా నడుస్తున్నాయి. ఈ మూడు కళాశాలల్లో సుమారు 320 మంది అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పనిచేస్తుండగా ప్రతి సంవత్సరం దాదాపు 4,500 మంది విద్యార్థులు చదువుతున్నారు.

ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల భవనం

2009లో ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు

అప్పటి వరకూ ఇంటర్, డిగ్రీ విద్యకు పరిమితమైన ఐడియల్ విద్యాసంస్థలు సాంకేతిక విద్యను అందించేందుకు ముందుకొచ్చాయి. ఇందులో భాగంగా 2009లో ఐడియల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలను స్థాపించారు. ఎఐసిటిఇ ద్వారా గుర్తింపు పొంది జెఎన్‌టియుకె పరిధిలో బోధనను అందిస్తుంది. లైబ్రరీ, హాస్టల్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, షటిల్ సర్వీసులు ఇక్కడ విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. యూజీ స్థాయిలో కోర్సులను అందిస్తున్నాయి. క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తూ ఎంతో మందికి ఉద్యోగావకాశాలను యాజమాన్యం కల్పిస్తుంది. అగ్రశ్రేణి సంస్థలైన టిసిఎస్, విప్రో, అక్యురేట్ స్టీల్ ఫోర్జింగ్స్, ప్రైమ్ సాఫ్ట్, బైజూస్, జెన్ ప్యాక్ట్ వంటి సంస్థలు ఇక్కడ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నాయి. అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిల్లో 8 కార్యక్రమాలను అందిస్తుంది. 91 శాతం ప్లేస్‌మెంట్ రేటు, సంవత్సరానికి అత్యధిక ప్యాకేజీలు ఇక్కడ చదువుతున్న విద్యార్థులకు అందుతున్నాయి.

భర్త పిఎస్.శర్మ స్ఫూర్తితో...

ప్రజాశక్తి - కాకినాడ

చిరంజీవినీకుమారి అంతగా స్ఫూర్తి పొందడం వెనుక ఆయన భర్త కాకినాడకు పాలెపు సత్యనారాయణ శర్మ కూడా ఒక కారణం. కాకినాడకు చెందిన ఆయన పిఎస్.శర్మగా అందరికీ పరిచయస్తులు. ఆయన స్వాతంత్ర సమరయోధుడు. చరిత్ర పరిశోధకులు, రచయిత, అనువాదకుడు, విద్యార్థి సంఘ నాయకుడు, కార్మిక నాయకుడు, కమ్యూనిస్టు నాయకుడు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. స్వాతంత్ర్య సమయంలో పలుమార్లు అరెస్టు అయ్యారు. అజ్ఞాత జీవితం గడిపారు. జిల్లాలో విద్యార్థి ఫెడరేషన్ వ్యవస్థాపకుల్లో ప్రధానమైన వ్యక్తి. ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. మాకినేని బసవపున్నయ్య, ఆయన తరువాత శర్మ ఆ బాధ్యతలను స్వీకరించారు. ఆ నాటికి ఎస్ఎఫ్ఐ ఏర్పడలేదు. కాకినాడ పట్టణంతో పాటూ జిల్లాలో పలు ప్రాంతాల్లో, మండపేట, సామర్లకోట, పిఠాపురం, గొల్లప్రోలు, రాజమండ్రి, కొత్తపేట, రాజోలు, అమలాపురం ప్రాంతాల్లో విద్యార్థి సంఘం నిర్మాణానికి కృషి చేశారు. 'స్వాతంత్ర్య సమరాంగణంలో గోదావరి తీరం' అనే చారిత్రాత్మక గ్రంధాన్ని రచించారు. జిల్లాలోని మొత్తం సమరయోధుల పేర్లు,చరిత్ర సేకరించి ఫొటోలతో సహా ప్రచురించారు.

ఆరోజుల్లో మహాత్మాగాంధీ పిలుపు అన్ని తరగతుల ప్రజలను ఉత్తేజపరిచింది. ఆ రకంగా శర్మ కూడా రాజకీయాల్లోకి వచ్చారు. అప్పటికి ఆయన ఇంకా విద్యార్థి. 1936వ సంవత్సరం స్వాతంత్రోద్యమంలో కమూనిస్టులు, కాంగ్రెస్ కలిసే పనిచేయాలని పార్టీ నిర్ణయించింది.బ్రిటీష్ సామ్రాజ్యవాదం, భారత ప్రజల ఉమ్మడి శత్రువు.

పిఎస్.శర్మ, పర్వతనేని వెంకటేశ్వరరావు, సురేంద్రనాథ్‌చౌదరి తదితరులు విద్యార్థి సంఘ నాయకులు ఈ ముగ్గురు కాకినాడ పట్టణంలో అన్ని పాఠశాలల్లోనూ విద్యార్థి సంఘం నిర్మించారు. 1939లో విద్యార్థి సభలు జరిగాయి. ఈ సభలకు ముఖ్యఅతిథిగా అఖిల భారత నాయకుడైన సుభాష్ చంద్రబోస్‌ని ఆహ్వానించారు. మొదటిరోజు సభ ప్రారంభమైంది. అదే రోజు సాయంత్రం 1939 సెప్టెంబర్ 2న రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనట్టు రేడియోలా వార్తలు వచ్చాయి. విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు

శర్మ పందలపాకలో స్పిన్నింగ్ మిల్లులో, కార్మిక సమ్మెకు నాయకత్వం వహించారు. సామర్లకోటలోని దక్కన్ షుగర్స్ కార్మికుల పోరాటంలోనూ శర్మ పాలుపంచుకున్నారు. రాజమండ్రి రైల్వే కార్మికుల సంఘానికి నాయకత్వం వహించారు. రైల్వే కార్మిక సంఘానికి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యత వహించారు. రైల్వే సంఘం కార్యకలాపాలు సందర్భంగా బ్రిటిష్ ప్రభుత్వం ఆయన్ని అరెస్టు చేసింది. పిఎస్.శర్మ జీవితం చివరి వరకూ కమ్యూనిస్టుగా కొనసాగారు.

1939, 1942, 1944, 1946లో ఆయన జైలు శిక్ష అనుభవించారు. రాజమండ్రి, నెల్లూరు, అలీపూర్ జైళ్లలో నిర్బంధానికి గురయ్యారు. యుద్ధ వ్యతిరేక ఉపన్యాసం ఇచ్చినందుకు సంవత్సర కఠిన కారాగారా శిక్ష, ఉప్పు మళ్ల సమ్మెలో పాల్గొన్నందుకు ఒక సంవత్సరం నాలుగు మాసాలు జైలు, రైల్వే కార్మికులతో సమ్మె చేయించనందుకు ఆరు నెలలు, 1946 నుంచి 47 మధ్యలో కొంతకాలం డిటెన్షన్ మొత్తం మూడేళ్ల జైలు శిక్ష, కొంత కాలం డిటెన్షన్ అంటే జైలులోనే ఉంటారు. మరికొంత కాలం అజ్ఞాతవాసం గడిపారు.

విద్యాదానంలో అనితర సాధ్యమైన కృషి

డాక్టర్ చిరంజీవినీకుమారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ తొలిసారిగా కాకినాడ ఐడియల్ కాలేజీలో జరిగినప్పుడు ఆమెను తొలిసారిగా కలుసుకున్నాను. ఆ తర్వాత చరిత్ర కాంగ్రెస్ సమావేశాల్లో అనేక సందర్భాల్లో కలిసి చరిత్రపై చర్చించడం మాట్లాడుకోవడం జరిగింది. విద్యారంగం అభివృద్ధికి, వేలాదిమంది విద్యార్థులకు విద్యాదానం చేయడానికి ఆమె అనితర సాధ్యమైన కృషి చేశారు. విద్య, సాహిత్యం, చరిత్ర పట్ల ఆమెకు అమితమైన అభిలాష. ప్రగతిశీల, ప్రజాస్వామ్య, వామపక్ష ఉద్యమాలకు అండదండలు అందించారు. పిడిఎఫ్ ఎంఎల్‌సిలు అంటే అమితమైన అభిమానాన్ని కనపరిచారు. రెండేళ్ల క్రితం కాకినాడలో భారత రాజకీయ వ్యవస్థపై జరిగిన సెమినార్‌కు నన్ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకు వెళ్ళటానికి మనందరం నిరంతరం కృషి చేద్దామని భావిస్తూ ఆమెకు నివాళులు.

- కెఎస్. లక్ష్మణరావు,
శాసనమండలి మాజీ సభ్యులు

'చిరంజీవినీ' నీకు విప్లవ జోహార్లు

కాకినాడ నగరానికే అమ్మ, ఐడియల్ కాలేజీ అధినేత్రి డాక్టర్ చిరంజీవిని కుమారి మరణించడం బాధాకరం. కుటుంబాలు, స్నేహాలు, ఉద్యమాల సన్నిహితులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. 1990 దశకంలో ఆమె కాలేజీలో జన విజ్ఞాన వేదిక తరపున జరిగిన రాష్ట్ర స్థాయిలో వేలాది మంది విద్యార్థులతో ఘనంగా జరిగిన సందర్భంలో నాడు యుటిఎఫ్, జెవివి కార్యకర్తగా ఉన్న నాకు ఆమె పరిచమయ్యారు. అనంతరం అనేక సమావేశాలు సెమినార్లు, సాహితీ సదస్సుల్లో నన్ను భాగస్వాములుగా చేశారు. తన కాలేజీ సెమినార్లలో మాట్లాడించారు. వేల మంది విద్యార్థులకు ఆశ్రయమిచ్చిన విద్యా సంస్థల అధినేత్రి డాక్టర్ చిరంజీవినీ కుమారి. వామ పక్ష, అభ్యుదయ ఉద్యమాల శ్రేయోభిలాషి, సాహిత్య అభిలాషి, సాహిత్య చరిత్ర, స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర వంటి పలు గ్రంథాలు తన చేతుల మీదుగా అందించిన చరిత్ర అధ్యాయనశీలి ఆమె. వయస్సు రీత్యానే కాదు జీవితమంతా ఉద్యమ కార్యాచరణతో జీవించిన పెద్ద మనిషికి విప్లవ జోహార్లు అర్పిస్తున్నాను. వందేళ్లకు చేరువలో ఉన్న మనిషి ఇంకా సమాజానికి ఏదో చేయాలనే తపనతోనే బతికిందని, తన కాలానికి, సమాజానికి తను చేయదలచుకున్న పనులన్నీ చేసి వెళ్లి పోయింది. విద్యా రంగం, సాహిత్య రంగం, సైన్స్ రంగం, వామపక్ష ఉద్యమం తదితర రంగాలలో జీవిత కాలం ఆమె చేసిన కషికి డాక్టర్ చిరంజీవిని కుమారిని 'చిరంజీవి'గానే సమాజం గుర్తు పెట్టు కుంటుంది.

- ఐ.వెంకటేశ్వరరావు,
మాజీ ఎంఎల్‌సి

చిరంజీవినీకుమారి బయోడేటా

పేరు : పి.చిరంజీవినీకుమారి
హోదా : ఐడియల్ కళాశాల కరస్పాండెంట్
పుట్టిన తేదీ : 31 మార్చి 1932
భర్త : పిఎస్.శర్మ
కుమారులు : పిబిఎన్.గోపాల్, పి.కిరణ్
విద్య : ఎంఎ ఇంగ్లీషు లిటరేచర్(ఎయు)
బి.ఇడి : మేథమెటిక్స్, ఇంగ్లీషు (ఎయు)
బిఎ.తెలుగు : స్వర్ణ పతక గ్రహీత(ఎయు)
ఎంఎ : ఫిలాసఫీ(భాగల్ పూర్ యూనివర్శిటీ)
పిహెచ్‌డి : సోషల్, ఎతికల్ వాల్యూస్ ఇన్ వాల్మీకి రామాయణ అండర్ ద గైడెన్స్ ఆఫ్ ఎమినెంట్ ప్రొఫెసర్స్ (ప్రో హరిహరన్ షా, మైథిలి రచయిత, ప్రొఫెసర్ డిఎన్.షా, గ్రేట్ స్కాలర్ ఇన్ ఏన్సియంట్ లిటరేచర్)

రచయితగా :లిటరేచర్

1. బుక్స్ ఆఫ్ తెలుగు పొయిట్రీ
2. బుక్ ఆఫ్ పోయమ్స్ ఆఫ్ 32 ఉమెన్ రయిటర్స్ ఆఫ్ సోవియట్ ల్యాండ్ "లేత మందారాలు – రక్త సింధూరాలు"
3. ఎ బుక్ ఆఫ్ స్టోరీస్ ట్రాన్స్ లేటెడ్ ఫ్రమ్ ఆర్మీనియన్ రైటర్స్ ఎస్పెషల్లీ తుమాన్యాన్ "ఆర్మీనియా కథలు – గాధలు"
4. తూర్పు గోదావరి జిల్లా చరిత్ర సంస్కృతి
5. గోదావరి కథలు, అలలు
6. ఎ రైటర్ ఆఫ్ అబౌట్ 80 ఎస్సేస్ ఇన్ ఏరియాస్ ఆఫ్ లిటరేచర్, సోషల్ ఎండ్ ఉమెన్ ఏస్పెక్ట్స్
7. ఆలిండియా రేడియోలో 20 వరకూ ప్రసంగాలు

అలాగే భారత సాక్షరతా సమితి జిల్లా అధ్యక్షురాలిగా, రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా, జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా గౌరవాధ్యక్షులుగా తదితర సంఘాల్లో ఆమె వివిధ హోదాల్లో పనిచేశారు.